

# రాష్ట్రంలో రూ.10,300 కోట్ల నష్టం

రాష్ట్రంలో 773 చెరువులు, కాలువలకు గండ్లు

కేంద్ర ప్రభుత్వ సహాయానికి నివేదిక


మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

2 లో..


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 16, సెప్టెంబర్ 2024 16 పేజీలు

# హద్దుమీరుతున్న.. ఆర్ఎంపీలు



ప్రభాతవార్త – నల్లగొండ:

జిల్లాలో ఆర్ఎంపీ, పీఎంపీ(గ్రామీణ వైద్యులు) డాక్టర్లు హద్దు మీరుతున్నారు. గతంలో గ్రామానికి ఒక్క ఆర్ఎంపీ వైద్యుడు ఉంటే గగనం..అలాంటిది ప్రస్తుతం ప్రతి గ్రామానికి 10మంది చొప్పున ఆర్ఎంపీలు ఉన్నారు. వీరు చదివింది చారెడు.. కానీ చేసే చికిత్సలు మాత్రం బారెడు అనేలా ఉంటున్నాయి. ఆర్ఎంపీలు చేసే చికిత్సలు పెద్దపెద్ద చదువులు చదివిన డాక్టర్లే కొన్ని సమయాల్లో చేయాలంటేనే జంకుతారు. కానీ ఆర్ఎంపీలు తమస్థాయికి మించి రోగులకు వైద్య చికిత్సలు చేస్తూ రోగుల ప్రాణాల మీదకు తెస్తున్నారు. అయినా తమకు తోచిన చికిత్స చేసి రోగుల నుంచి అందినకాడికి దోచుకోవడం అలవాటుగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీల దందా జోరుగా సాగుతున్నది. వారు ఆయా దవాఖానాల్లో కొన్ని రోజుల పాటు వైద్యం నేర్చుకొని (సహాయకులుగా పనిచేసి) అనంతరం ఏదో ఒకచోట క్లీనిక్‌లు ఏర్పాటు చేసుకొని డాక్టర్లుగా చలామణి అవుతున్నారు.

చదివింది చారెడు...చికిత్సలు బారెడు...!

పుట్టగొడుగుల్లా గ్రామీణ వైద్య కేంద్రాలు

పట్టించుకోని వైద్య, ఆరోగ్యశాఖ

నల్లగొండ

జిల్లాలో దాదాపు వేల మంది ఆర్ఎంపీ, పీఎంపీలు ఆయా గ్రామాల్లో డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. వీరిలో చాలా మందికి వైద్యం మీద ఎలాంటి అవగాహన లేదనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామాలలో ఆర్ఎంపీలు తన స్థాయికి మించి రోగులకు వైద్య చికిత్సలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారులు రెండు,

2 లో..


# దశాబ్ద కాలానికి.. మోక్షం



- 11 ఏళ్ళుగా ఒకే చోట విధుల నిర్వహణ
- హైకోర్టు ఆదేశాలతో బదిలీలు
- 2013లో మోడల్ స్కూల్స్ ప్రారంభం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 33 మోడల్ స్కూల్స్
- 560 మంది ఉపాధ్యాయుల బదిలీ

సూర్యాపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :

దశాబ్ద కాల నిరీక్షణకు హైకోర్టు ఆదేశాలతో తెరపడింది. గత ఐదారు సంవత్సరాలుగా బదిలీలు చేపట్టాలని ఆందోళనలు చేపట్టారు గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి వినతి పత్రాలను అందజేశారు. దశలవారీగా ఉపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్నందున స్థానచలనంలో భాగంగా బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము పట్టించుకోకపోవడంతో ఆందోళనలు పెద్ద ఎత్తున నిర్వహించారు. అయినప్పటికి గత ప్రభుత్వము బదిలీలు చేయలేదు. తప్పని పరిస్థితుల్లో ఉన్నచోటే ఉద్యోగాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బదిలీలు చేస్తామని హామీ ఇచ్చింది. బదిలీల షెడ్యూల్ కూడా అధికారులు ప్రకటించారు. కోర్టు కేసుల కారణంగా జూన్,



2 లో..

# గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

సూర్యాపేట ప్రభాతవార్త

అదనపు ఎస్పీలు ఇద్దరు, డిఎస్పీలు నలుగురు, 25 మంది ఇన్స్‌పెక్టర్లు, 50 మంది ఎస్ఐలు, ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్స్, 150 మంది, కానిస్టేబుల్, హోంగార్డులు 400, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళ సిబ్బంది 40 మంది. జిల్లాలో ముఖ్యమైన నిమజ్జన

2 లో..

గణేష్ శోభయాత్ర, నిమజ్జనంకు పటిష్ట పోలీసు బందోబస్తు

బందోబస్తుకు 900 మంది పోలీసు సిబ్బంది, 180 మంది ట్రైనీ కానిస్టేబుల్స్, ఎన్‌సిసి క్యాడెట్స్

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

# గరిడేపల్లిలో పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా, రాస్తారోకో

- మృతదేహాన్ని రోడ్డుపై ఉంచి రాస్తారోకో
- బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలంటు డిమాండ్
- మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకోవాలి - గ్రామస్తులు



8లో...

## హద్దు మీరుతున్న ఆర్ఎంపీలు

(మొదటి పేజీ తరువాయి..)

చిక్సితలతో ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థాయికి మించి వైద్యం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి. కానీ వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల్లో కొంతమంది మాముళ్లకు అలవాటు పడి వారిని వదిలేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారులు మాముళ్ల మత్తులో మునిగి తేలుతుండగా గ్రామీణ వైద్యులు తమ దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. స్థాయికి మించి చికిత్సలు చేసే గ్రామీణ వైద్యులపై వైద్యాధికారులు అవగాహన కల్పించి నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉన్నది. కానీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వారిపై దృష్టి సారించడంలో విఫలం అవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం...**

కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు యాంటీబయోటిక్స్‌తో పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే. స్పెషలైజేషన్ చేసే అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్ఎంపీలు రెఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. అంతటితో ఆగని కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్కిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు. ఆర్ఎంపీల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చిక్సిత మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపీలు పరిధికి మించి వైద్య చేయడం పట్ల తీ వ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కమీషన్ దందాలు...**

రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అత్యధికంగా ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు మెడికల్ టర్నోవర్‌కు ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంగా ఉంది. జిల్లాలో ఉన్న కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులతో పాటుగా ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్స్, పాథాలజి ల్యాబ్స్‌తో కుమ్మక్కు అయిన ఆర్ఎంపీలు కమీషన్ దందాలకు తెర లెపారు. ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగులను అంటగట్టి ప్రైవేట్ ఆసుపత్రుల పాలు చేస్తున్నారు. రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూసి లక్షలోల్ల గుంజుతున్నారు. ఒకో క్క పేషంట్‌ను రెఫర్ చేస్తే రోగాన్ని బట్టి 40శాతం నుండి 60శాతం కమీషన్‌కు ఆర్ఎంపీలకు ఇస్తూ మరికొందరు పేషెంట్లను తీసుకవచ్చే విధంగా యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నాయి.

**కఠిన చర్యలు అవసరం...**

ప్రథమ చికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్య చేస్తూ యాంటీబయాటిక్స్ స్టెరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఆఫీసర్లు ఇలాంటి శంకర్ దాదాఎంబీబీఎస్‌లపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

## దశాబ్ద కాలానికి మోక్షం

(మొదటి పేజీ తరువాయి..)

జులై మాసాల్లో జరగాల్సిన బదిలీలు నిలిచిపోయాయి. ఎట్టకేలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో యుద్ధ ప్రాతిపదికపై అధికారులు బదిలీల ప్రక్రియను పూర్తి గావించారు. 2023 జులైలో మోడల్ స్కూల్స్ టీచర్స్ బదిలీల షెడ్యూల్ను టిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసింది. వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ కూడా పూర్తిచేసింది. ఈ నేపథ్యంలో ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకమైన 2013, 2014లో ఉద్యోగాల్లో చేరిన వారికి సీనియార్టీ సర్వీస్ పాయింట్ల విషయమై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో బదిలీల పై హైకోర్టు స్టే విధించింది. సినియార్టీ ప్రకారమే బదిలీల పాయింట్లు కేటాయించి ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది గతంలోనే ప్రక్రియను పూర్తిచేసి సిద్దంగా ఉంచిన అధికారులు వెంటనే బదిలీల ఆర్డర్లను ఉపాధ్యాయులకు అందజేశారు. దీంతో ఎళ్ల తరబడి వారు పడుతున్న నిరీక్షణకు తెరపడింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన 24 గంటల్లోపే బదిలీల ప్రక్రియను పూర్తి చేసి ఆర్డర్లను అందజేయడం పట్ల మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు హర్షం ప్రకటిస్తున్నారు. 2013-2014 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ పాఠశాలలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వము 75% రాష్ట్ర ప్రభుత్వము 25% నిధులు ఖర్చు చేసి పాఠశాలలను నిర్వహించారు. 2015-16 విద్యా సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వము మోడల్ స్కూల్స్ నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకుంది. రాష్ట్ర ప్రభుత్వమే ఈ పాఠశాలలను నిర్వహిస్తుంది. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 2019లో సర్వీస్ రూల్స్ అమలు చేశారు. ఈ తర్వాత బదిలీలు చేపట్టాలని దశలవారీగా ఆందోళనలు చేయగా ఎట్టకేలకు సమస్యకు పరిష్కారం దొరికింది. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 33 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 9 మోడల్ స్కూల్స్, నల్గొండ జిల్లాలో 17 మోడల్ స్కూల్స్, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏడు మోడల్ స్కూల్స్ ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 144 మంది ఉపాధ్యాయులు, నల్గొండ జిల్లాలో 290 మంది ఉపాధ్యాయులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 126 మంది ఉపాధ్యాయులు బదిలీలు అయ్యారు వీరంతా బదిలీలైన స్థానాల్లో వెంటనే చేరారు. ప్రిన్సిపల్స్ కూడా బదిలీ అయ్యారు. వారు అనుకున్న స్థలాలకు బదిలీపై వెళ్లాలని దశాబ్ధ కాలంగా ఎదురుచూస్తున్నారు. పాఠశాలలు ప్రారంభించిన నాటి నుండి ఒకే చోట పనిచేయటం వారిని అసంతృప్తికి గురి చేసింది. ప్రారంభించినప్పటి నుండి పాఠశాలలను బలోపేతం చేయడంలో ఎంతగానో శ్రమించారు. చాలీచాలని సౌకర్యాల మధ్య పాఠశాలలను నడిపారు. క్రమానుగతంగా సౌకర్యాలను కల్పించడంతో విద్యార్థులకు ఇబ్బందులు తొలిగాయి. 2013 నుంచి నాలుగైదు విద్యాసంవత్సరాలు వడుదుడుకుల మధ్య పాఠశాల కొనసాగాయి. ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించడంతో సౌకర్యాలను ఒకటొకటిగా కల్పించి నాణ్యమైన విద్యను అందించారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు ఉపాధ్యాయుల కొరత కూడా తీరింది ఏది ఏమైనప్పటికీ దశాబ్ధ కాలం తర్వాత బదిలీలు చేపట్టడంతో ఉపాధ్యాయులు ఉపశమనం పొందారు.

## గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాంతాలు :



సూర్యాపేట పట్టణంలో సద్దుల చెరువు, కోదాడలో పెద్ద చెరువు, అనంతగిరిలో పాలేరు వాగు, మట్టపల్లి బ్రిడ్జి, నేరేడుచర్లలో చల్లపల్లి వద్ద మూసి రివర్, సూర్యాపేట రూరల్‌లో మూసి ప్రాజెక్టు, చింతలపాలెంలో బుగ్గ మాదారం పుష్కర గాట్, దీంతో పాటుగా జిల్లా వ్యాప్తంగా స్థానిక చెరువులు గుర్తించడం జరిగింది. అధికారులు చూపిన ప్రదేశాల్లో నిమజ్జనం చేసుకోవాలి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని విగ్రహాలను సోమవారం నాడు నిమజ్జనం పూర్తి చేసుకోవాలి. పటిష్ట భద్రత ఉంటుంది. సిసి కెమెరాలు, వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ చేయడం జరిగింది. మంచినీటి కోసం ఉపయోగించే కాల్వల్లో నిమజ్జనం చేయవద్దు. యువత సమన్వయంతో ఉండాలి, పోటీలు పెట్టుకుని ప్రమాదాల బారిన పడవద్దు, ఎవరు కూడా గొడవలు, తగాదాలు పెట్టుకోవద్దు. నిమజ్జన సమయంలో విగ్రహాల తరలింపు ఆలస్యం చేయొద్దు. ఇతరులకు ఇబ్బంది కలిగించదు. భక్తులు ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు పాటించాలి. అధికారుల ఆదేశాలను, పోలీసు సూచనలను పాటిస్తూ సహకరించాలి. పోలీసు వారికి సహకరిస్తూ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలి. ఊరేగింపు ఉత్సవాలకు ఉపయోగించే వాహనాలు పూర్తి కండిషన్‌లో ఉండాలని డ్రైవర్ జాగ్రత్తలు పాటించాలని పిల్లలను వృద్ధులను వాహనాల్లో ఎక్కించవద్దని హెచ్చరించారు. మద్యం తాగి ఇతరులకు అసౌకర్యం కల్పించవద్దు, వికృతమైన సినిమా పాటలు పెట్టి డ్యాన్స్‌లు చేయొద్దు, భక్తి పాటలతో ఊరేగింపు నిర్వహించాలి. డిజెలు పెట్టవద్దు, బాణాసంచా పెల్చవద్దు, హాస్పటల్, మసీదులు, చర్చీలు, స్కూల్స్, వృద్ధ ఆశ్రమాలు ఉన్న చోట శబ్ధాలు చేయవద్దు అన్నారు. సోదరభావంతో అందరు కలిసిమెలిసి ఉత్సవం చేసుకోవాలి, మనోభావాలను గౌరవించాలని అన్నారు.

# రాష్ట్రంలో రూ.10,300 కోట్ల నష్టం

**సూర్యాపేట ప్రభాతవార్త**

కాగితరామచంద్రపురం, ఆర్లేగూడెం, కరక్కాయలగూడెం వద్ద క్షేత్రస్థాయిలో గండి పడిన సాగర్ ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను ఆదివారం రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలతో తెగిపోయిన ఎన్ఎస్‌పి ఎడమ కాల్వలకు చెరువు కట్టలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టి రైతాంగానికి సాగునీరు ఇవ్వడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద ఎన్ఎస్‌పి ఎడమ కాలువకు గండి వద్ద పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 10,300 కోట్ల నష్టం. ఇంత త్వరగా ఏ ప్రభుత్వాలు ఆదుకోలేదు. రాష్ట్రంలో వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూర్తి నివేదికను కేంద్ర బృందం ద్వారా పంపడం జరిగిందని కేంద్రం నుండి మంచి సహాయం రాష్ట్రానికి అందుతుందని విశ్వసిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రైతులకు నష్టం బాగా జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వరదలు వచ్చిన మొదటి గంట నుండి సహాయక చర్యలకు ఆదేశించారని ప్రతి మంత్రి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారని మంత్రి తెలిపారు. ఈ గండిని పూడ్చుడానికి ప్రభుత్వం వెంటనే 2.10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని రాత్రి పని చేయుటకు ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేశామని రాత్రింబవళ్లు పనిచేసి వారం రోజుల్లో గండిని పూడ్చాలని అధికారులకు మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, అధికార యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో పర్యటించి వరద నష్టం నివారణ చర్యలు చేపట్టామని ఇంతటి ప్రకృతి వైపరీత్యంలోను ప్రభుత్వం ఎక్కడ వెనకకు తగ్గకుండా ప్రజలకు సహాయక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. తదుపరి చిలుకూరు మండలం ఆర్లేగూడెం వద్ద గండి పడిన రెడ్లకుంట మేజర్ కాలువ పునరుద్ధరణ పనులు పరిశీలించుటకు రైతులతో కలిసి ట్రాక్టర్‌పై వెళ్లిన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కాలువ గండి మరమ్మత్తు పనులకు రూ.96.60 లక్షలు మంజూరు చేయడం జరిగిందని వారం రోజులలో గండిని పూడ్చి రైతులకు సాగునీరు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కాలువ ద్వారా క్రింది ప్రాంతాలలో 20,000 ఎకరాలు సాగు చేస్తున్నారని గండి పూడ్చడం ఆలస్యమైతే నీరు లేక పొలాలు ఎండిపోతాయి కాబట్టి త్వరిగతిన గండి పూడ్చి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. కాలువ మరమ్మత్తు పనులకు అరసరమయ్యే మట్టి, ఇసుక యంత్రాలు ఏవి కావాలంటే వాటికి అనుమతులు ఇవ్వాలని ఆర్డివోకు, తహసీల్దార్‌కు సూచించారు. రెవెన్యూ అధికారులు, నీటి పారుదల అధికారులు సమన్వయం చేసుకుంటూ గండిని త్వరగా పూడ్చాలని సూచించారు. అలాగే కాలువకు గండి పడడంతో నష్టపోయిన రైతులకు త్వరలోనే నష్ట పరిహారం అందేలా చూస్తామని అన్నారు. అనంతరం హుజూర్ నగర్ మండలం కరక్కాయలగూడెం వద్ద గండి పడిన ముక్త్యాల బ్రాంచ్ కాలువను జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ గండి పూడ్చుటకు ప్రభుత్వం 34 లక్షలు మంజూరు చేసిందని వేగంగా పనులు పూర్తి చేసి మూడు రోజుల్లో కాలువ ద్వారా నీరు పారేలాగా అధికారులు కృషి చేయాలని మంత్రి అన్నారు. వర్షాలకు జరిగిన నష్టాన్ని కేంద్రానికి వివరించాం. సాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఇది ప్రకృతి వైపరీత్యము అని మంత్రి అన్నారు. వరద నష్టాన్ని పూడ్చేందుకు నీటిపారుదల శాఖ యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో 773 చెరువులు కాలువలకు గండ్లు పడ్డట్లు గుర్తించామన్నారు. 181 చోట్ల మరమ్మత్తులు పూర్తి చేసి 35 చోట్ల పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. మఠంపల్లి మండలం మామిళ్ల చెరువుకు మూడు కోట్ల 55 లక్షలు, చౌటపల్లి చెరువుకు రెండు కోట్ల 94 లక్షలు, మేళ్ల చెరువుకు మండలం నాగుల చెరువుకు 85.15 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. వానకాలం పంటను కాపాడడంతో పాటు నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టామన్నారు. సాగర్ ఎడమ కాలువ కింద రైతులు నష్టపోకుండా ఉండేందుకు యుద్ధ ప్రాతిపదికపై గండ్లు పూడ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో పనిచేస్తుందన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తున్నామన్నారు. ఇల్లు కూలిపోగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివోలు సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ రమేష్‌బాబు, తహసీల్దార్లు సరిత, ధ్రువకుమార్, నాగేందర్, ఇరిగేషన్ డిఈ రఘు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

...దళితులను కులం పేరుతో దూషణ ,దాడి
...తమపై దాడి జరిగిందని దళితుల ఫిర్యాదు
..విచారణ లేకుండా దళితులపై అక్రమ కేసులు ఎలా పెడతారు..
..కాంగ్రెస్ నాయకుల మాటలు విని జైలుకు ఎలా పంపుతారు..
...దీనిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి
...అంబేద్కర్ విగ్రహానికి వినతి ప్రతం అందజేసిన దళిత మహిళలు
...న్యాయం జరగకపోతే ఎస్పీ ఆఫీస్‌ను ముట్టడిస్తాం
..మానవహక్కుల కమీషన్‌ను ఆశ్రయిస్తాం



**చింతపల్లి,15 సెప్టెంబర్,ప్రభాతవార్త** :చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో వినాయక నిమజ్జనంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగి ఇరువురికి గాయాలు కావడంతో ఇరువర్గాలపైన కేసు నమోదు చేయ కుండా అక్రమంగా ఒకవర్గ సభ్యులపైనే కేసులు బనాయించారని వింజమూరు గ్రామానికి చెందిన మహిళలు ఆదివారం మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ నెల 12వ తేదీ రాత్రి వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న పలువురు దళితులను ఆదే గ్రామానికి చెందిన కొంతమంది కులం పేరుతో దూషించి , అవమానించారని ,మమ్మల్ని కులం పేరుతో ఎలా దూషిస్తారని మహిళలు ప్రశ్నించడంతో మమ్మల్ని మీరు ప్రశ్నిస్తారా అని వారు కర్రలతో దళిత యువకులపై దాడి చేశారని వారు తెలిపారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుల ప్రోత్బలంతో దళిత యువకులపై ,వారికి మద్దతు తెలిపినవారిపై మొత్తం 17మందిపై కేసు నమోదు చేసి అక్రమంగా జైలుకు పంపారని మహిళలు ఆవేధన వ్యక్తం చేశారు. పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండా అధికార పార్టీ నాయకులు చెప్పిందే వేదంగా గ్రామంలో ఎలాంటి విచారణ చేపట్టకుండా జైలుకు పంపారని ఆవేధన చెందారు.అదేవిధంగా వింజమూరు గ్రామానికి చెందిన నూనె సంతోష్, పందుల తిరుపతమ్మపై పలువురు వ్యక్తులు బీరు సీసాలు,కర్రలతో దాడి చేసి చంపుతామని వెంబడించి దూషిస్తూ భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు.దళితులను కులం పేరుతో అవమానించి మహిళపై దాడి చేసిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కాలయాపన చేస్తున్నారని, విచారణ జరిపి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అమాయకులైన యువలపై ఇతర పార్టీ నాయకులపై రాజకీయమైన, ఉద్దేశ పూర్వక క్షక్షలు పెంచుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని మహిళలు అన్నారు.వింజమూరు గ్రామానికి చెందిన ఓ మాజి ఎంపిటిసి గ్రామ యువకులను తీవ్ర హింసలకు గురి చేస్తున్నారని వారన్నారు. అకారణంగా కులం పేరుతో ధూషించి మహిళలపై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాబోయే కాలంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించి మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయిస్తామని వారు అఆన్నారు.

# అనుమానాస్పదస్థితిలో యువతి మృతి

నింధితుని కఠినంగా శిక్షించేంత వరకు ..
పోస్టుమార్టం చేయవద్దంటూ..అడ్డుకున్న బంధువులు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** హైద్రాబాద్‌లో ఉద్యోగం చేసుకుంటూ సంతోషంగా..ఉందనుకున్న తమ కుమార్తె..తమకు సంబంధం లేని మరో గ్రామంలో చెట్టుకు శవంగా వేలాడుతూ విగతజీవిగా కనిపించ డంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తమ బిడ్డ మృతికి ప్రేమ పేరుతో వంచించిన యువకుడే కారణమంటూ అగ్రహంతో రగిలిపోయారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించకుండా అడ్డుకోవడంతో ఏరియా అసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూపోలీసులతో వాగ్వివాదానికి దిగారు. మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం పుట్టలగడ్డతండాలో అదివారం చోటు చేసుకుంది. తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..దామరచర్ల మండలంలోని మాన్‌తండాకు చెందినభూక్య మౌనిక(21) డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతూనే, హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో చిరు ఉద్యోగం చేస్తోంది. కాగా దామరచర్లమండలం పుట్టలగడ్డ తండాలో అదివారం చెట్టుకు ఉరేసుకొని చనిపోయిన స్థితిలో కనిపించింది. కాగా పుట్టలగడ్డతండాకు చెందిన రూపావత్‌నాగునాయక్ అనే యువకుడు మౌనికను ప్రేమిస్తున్నానంటూ నమ్మించాడని, శారీరక వాంఛలు తీర్చుకున్నాడని పెళ్లి చేసుకోవాలంటూ మౌనిక అడడగా ముఖం చాటేయడంతో గతంలో పెద్ద మనుషులు పంచాయతీ నిర్వహించగా పెళ్లి చేసుకుంటానంటూ నమ్మబలికాడని తెలిపారు.కాగా మట్టు పెట్టేందుకు రమ్మన్నాడో లేక తనను పెళ్లి చేసుకోవాలని అడిగేందుకు తెలియదు కానీ శనివారం మౌనిక పుట్టలగడ్డ గ్రామంలోకినాకు ఇంటికి చేరుకన్నట్లు బంధువులు అరోపిస్తున్నారు. తెల్లవారే సరికి చెట్టుకు వేలాడుతూ వికితజీవిగా మౌనిక మృతదేహం లభ్యం కావడంతోపెళ్లి చేసుకోవడం ఇష్టం లేక నాగు, అతని కుటుంబ సభ్యులు కలిసి మౌనికను చంపి, చెట్టుకు వేలాడదీసి అత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నంచేశారంటూ బంధువులు పెద్ద ఎత్తున అరోపణ చేస్తూ ఏరియా అసుపత్రిలో బైఠాయించి నిరసన తెలిపారు. నిందితుని కఠనంగా శిక్షించేంత వరకు తమ బిడ్డ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించొద్దంటూ అడ్డుకున్నారు. ఒక దశలో పోలీసులతో తీవ్ర వాగ్వివాదానికిదిగారు. పోలీసులు పెద్ద ఎత్తున చేరుకొని అందోళనకారులకు నచ్చజెప్పారు.

## అదృశ్యమైన యువకుడు మృతదేహం లభ్యం



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** ఈనెల 10న ఇంటి నుండి టీ తాగి వస్తానంటూ బయటికి వెల్లిన యువకుడు..అదృశ్యమై చెట్టుకు వేలాడుతూ కుళ్లి పోయిన స్థితిలో శవంలభించిన విషాదకర ఘటన మిర్యాలగూడ మండలం అవంతీపురం సమీపంలో వెలుగులోకి వచ్చింది..పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన గొడుగు మహేష్(23) బైక్‌మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. అవివాహితుడైన మహేష్ ఈనెల 10న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఎదురు చూసిన తల్లిదండ్రులు తమ కొడుకు అదృశ్య మయ్యాడంటూ..అదివారం ఉదయం ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చినట్లుసమాచారం. కాగా అవంతీపురం శివారులో కుళ్లిపోయిన స్థితిలో చెట్టుకు యువకుడి శవం వేలాడుతూ ఉన్నట్లు స్థానికులు సమాచారం అందించడంతో ఘటనాస్థలానికి వెళ్లిన రూరల్ పోలీసులు చనిపోయిన వ్యక్తి గొడుగు మహేష్‌గా గుర్తించినట్లుతెలిపారు. మృతుడు అత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా అంచనాకొచ్చినప్పటికీ, మృతికి స్పష్టమైన కారణాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. మృతుని తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సిఐ వీరబాబు తెలిపారు.

## మాజీ ఎంపిపి భర్తపై కత్తితో యువకుడి దాడి: కేసు నమోదు



**త్రిపురారం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** భూ వివాదాల నేపథ్యంలో మాజీ ఎంపిపి అనుముల పాండమ్మ భర్త అనుముల శ్రీనివాస్‌రెడ్డిపై కత్తితో యువకుడు దాడి చేసిన ఘటన అదివారం మండలకేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అనుముల శ్రీనివాస్‌రెడ్డి పాలివాళ్ల కుటుంబాల మధ్య నెలకొన్న భూవివాదం నేపథ్యంలోపెద్దమనిషిగా వ్యవహరిస్తున్న బాధితుడు తమకు న్యాయం చెప్పడం లేదని కసితో అనుముల రాజేందర్‌రెడ్డి బాదితుడు ఇంట్లో ఉండగా అతనిపై నిందితుడు కత్తితో దాడి చేసినట్లు తెలిపారు. బాధితుడిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడలో ప్రైవేట్ అసుపత్రికి తరలించగాతీవ్ర రక్తస్రావంతో ఉన్న అయనను మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. మిర్యాలగూడ ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజు, హాలియా సిఐ జనార్ధన్‌గౌడ్‌లు పరామర్శించి ఘటనవివరాలు తెలుసు కున్నారు. బాధితుడి భార్య పాండమ్మ ఫిర్యాదు మేరకు సిఐ జనార్ధన్‌గౌడ్ అద్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*గరిడేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త*



వేగంగా వస్తున్న కారు మోటర్ సైకిల్‌ను ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన గరిడేపల్లి శివారులో ఆదివారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామానికి చెందిన కీసర జీడయ్య(42) మోటార్ సైకిల్‌పై గరిడేపల్లి నుంచి అబ్బిరెడ్డిగూడెం గ్రామాని వెళ్తున్నాడు. గరిడేపల్లి శివారులో అబ్బిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద జీడయ్య ప్రధాన రహదారి నుంచి అబ్బిరెడ్డిగూడెం రోడ్డు వైపుకు మళ్లిన క్రమంలో వెనుక నుంచి వేగంగా వస్తున్న ఫార్చునర్ కారు ఢీకొనడంతో జీడయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన దృశ్యాలు అక్కడ దగ్గరలో ఉన్న సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. చనిపోయిన జీడయ్యకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈసంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ నరేష్ తెలిపారు.

## గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

*చింతపల్లి,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :*



కొండమల్లేపల్లి నుండి హైద్రాబాద్‌కు అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 9 లేగ దూడలను పోలీసులు పట్టుకున్నారు. చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి వివరాల ప్రకారం చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం వాహనాల తనిఖీలో భాగంగా ఒక వాహనంలో 9 లేగదూడలను ఒకదానిపై ఒకటి వేసి హింసిస్తూ కబేళాలకు తరలిస్తుండగా వాటికి ఎలాంటి అనుమతి లేదని గుర్తించామని, కారకులైన రంగారెడ్డి జిల్లా పోచారం (ఇబ్రహీంపట్నం)కు చెందిన వ్యక్తులు బైకాని లింగం,డ్రైవర్ గంటెల గణేష్‌లను నిందితులుగా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు.పట్టుబడిన కోడె దూడలను వెటర్నరీ డాక్టర్ వద్ద పరీక్షలు నిర్వహించి ,వాహనాన్ని స్వాధీనం చేసుకొని ,గోవులను గురునానక్ గోశాల వెల్దాండకు పంపి , కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కేంద్రంలో అంధ్రాకు అక్రమంగా వాహనంలో తరలిస్తున్న25క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు. అదివారం తెల్లవారు జామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు అంధ్రా వైపు వెళుతున్న వాహనాన్ని అపేందుకు ప్రయత్నించగా, అపకుండాముందకు వెళ్లిన బియ్యం అక్రమ రవాణా దారులు వాహనాన్ని వదిలేసి పారి పోయినట్లు తెలిపారు.వాహనాన్ని స్టేషన్‌కు తరలించి పరిశీలించగా 50బస్తాల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ సంఘటనపైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## బైక్ అదుపు తప్పడంతో వ్యక్తికి గాయాలు



**పెద్దవూర, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు అయిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో బండి గాబ్రియల్ వృత్తిరీత్యా తాపీ మేస్త్రీ, కొండదిన గ్రామం బల్లికురవ మండలం బాపట్ల జిల్లా ఏపీకి చెందిన వ్యక్తి బైక్‌పై హైదరాబాద్ నుండి తన స్వగ్రామానికి వెళ్లుతూ మార్గమధ్యలో బెట్టెలతండా గ్రామానికి దగ్గరలో వచ్చే సరికి తనబైక్ ఏపీ27డీపీ2728పై అదుపు తప్పి రోడ్డు ఎడమ పక్కనున్న బండరాయిని తన బైక్‌తో ఢీకొట్టగా బైక్ తిరగబడి ముందున్న ఇంకో పెద్ద బండారాయిపై పడగా బైక్ నడుపుతున్న గాబ్రియల్‌కు తీవ్రమైన రక్తగాయాలు ఇతర భాగాల్లో తగిలాయి. బైక్ డ్యామేజీ అయింది. వెంటనే ఎస్ఐ వీరబాబు, సిబ్బంది వెంకట్రామిరెడ్డి, హుస్సా నాయక్, సైదిరెడ్డిలు అంబులెన్స్ లు అందుబాటులో లేకపోవడంతో పోలీసులు సుమోల నాగార్జున సాగర్ కమలా నెహ్రూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అతని పరిస్థితి సీరియస్‌గా ఉంది. అతని తల్లి దండ్రులకు, కుటుంబీలకు సమాచారం అందించడమైనది. ఇట్టి విషయంలో దరఖాస్తు తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులు విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి





### -కిట్స్‌లో ఘనంగా ఇంజనీరింగ్ దినోత్సవ వేడుకలు

కోదాడ ప్రభాతవార్త:

ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రముఖ ఇంజనీర్ మోక్షగూండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్య నారాయణ విద్యుత్ శాఖ ఏఈ మల్లెల శ్రీనివాస్ ఎమ్మార్టి పార్వతీలు పేర్కొన్నారు. సెప్టెంబరు 15 మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకొనే ఇంజనీర్స్ డే వేడుకలను ఆదివారం స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 15, మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టినరోజు ఇంజనీర్ల దినోత్సవం జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. విశ్వేశ్వరయ్య భారతదేశంలో అనేక నదులపై ఆనకట్టలు, వంతెనలు కట్టి త్రాగునీరు, నీటిపారుదల సౌకర్యాలను కల్పించారన్నారు. తన ఇంజనీరింగ్ ప్రతిభలో భారతదేశంలో త్రాగునీరు పథకాల ద్వారా జలవనుల సద్వినియోగానికి అంతర్జాతీయంగా పేరు గడించారని పేర్కొన్నారు. నేటి ఇంజనీరింగ్ విద్యార్థినీలు దేశ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఇంజనీర్లుగా ఎదగాలని సూచించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన విద్యుత్ శాఖ అధికారులు మల్లెల శ్రీను, ఆర్.పార్వతిలను శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.నాగార్జున్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ, వివిధ విభాగాధిపతులు నరేష్ రెడ్డి, ఎజాజ్, స్రవంతి జీ, అధ్యాపకులు అబ్దుల్ మన్నన్, నెట్వర్క్ అడ్మిన్ రమేష్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తాడువాయి రోడ్డు నిర్మాణం

### -మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య





**మునగాల ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి రాకపోకలు సాగించేందుకు ప్రధాన అడ్డంకిగా మారిన తాడువాయి గుర్రప్ప వాగు బ్రిడ్జి ఫార్మేషన్ రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవతో నేడు తాడువాయి గుర్రప్ప వాగు బ్రిడ్జి నందు ఫార్మేషన్ రోడ్డు పనులను పూర్తయ్యాయని మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. ఆదివారం రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్న ప్రాంతాన్ని వారు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాడువాయి గురప్ప వాగుపై నిర్మించిన బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహించడానికి ఎమ్మెల్యే తీసుకున్న ప్రత్యేక చొరవే ప్రధాన కారణమని వారు తెలిపారు. ఇటీవల కాలంలో భారీ వర్షాలకు వరద నీటి ప్రవాహానికి గురప్ప వాగు పొంగి పొర్లడంతో తాడువాయి, వెంకట్రామపురం, నేలమర్రి గ్రామాల ప్రజల రాకపోకలు బంద్ అయ్యాయని, వెంటనే తాము ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే ఎమ్మెల్యే స్పందించి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అధికార యంత్రాంగానికి, సదరు కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేసి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వేనేపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోతకు గురైన రోడ్డుతో ఆందోళన

నడిగూడెం,సెప్టెంబర్15, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం నుంచి రత్నవరం గ్రామానికి వెళ్ళే రహదారి చాకిరాల బ్రిడ్జి వద్ద కోతకు గురవ్వడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మూల తిరుగుడు వద్ద రోడ్డు కృంగడంతో రాత్రివేళల్లో ప్రయాణం ఆందోళనకరంగా మారింది. ఏ మాత్రం అప్రమత్తంగా ఉన్నా పక్కనున్న పొలాల్లో పడిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వర్షాలకు ప్రతి సంవత్సరం రోడ్డు దెబ్బతింటుంది. తాత్కాలిక మరమ్మత్తులు జరిపి వదిలేస్తున్నారు. తిరిగి పరిస్థితి యధాస్థితికి చేరుకుంటుంది. గూనలు వేసి రోడ్డు నిర్మాణం చేపడితే రోడ్డు కోతకు గురికాకుండా ఉంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. నిత్యం ఈ రహదారిగుండా నడిగూడెం, రామాపురం, సిరిపురం, రత్నవరం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, తదితర గ్రామాలకు వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ప్రమాదాలు చోటుచేసుకోకముందే కోతకు గురైన రహదారి మరమ్మత్తులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## మాజీ జెడ్పిటీసీ కృష్ణకుమారికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

కోదాడ ప్రభాతవార్త:



కోదాడ మాజీ జెడ్పిటీసీ మందలపు కృష్ణకుమారి అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా కృష్ణకుమారి మృతి పట్ల కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, డిసిసిబి జిల్లా మాజీ అధ్యక్షుడు పాండురంగారావులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భర్త కోదాడ మాజీ వైస్ ఎంపీపీ మందలపు శేషును పరామర్శించారు. పరామర్శించిన వారిఓల గుండపనేని నాగేశ్వర రావు, దండ వీరభద్రం, అమరనాయిని వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి, డేగ రాణి, దామోదర్, వేనేపల్లి సత్యం, ముంద్ర రంగారావు, చేతుల రామ కృష్ణ, ఆకుల శేఖర్, బానోతు ప్రసాదు, శెట్టి పూర్ణచంద్రరావు, మిరియాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ




## వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

మునగాల ప్రభాతవార్త:



భుమికోసం భుక్తి కోసం పీడత ప్రజల విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు సాగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య అధ్యక్షతన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభ జగన్నాధపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వరరావు, కే.యాదగిరిరావు, కోట గోపి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బుర్రి శ్రీరాములు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకన్న, ఎస్‌కే.సైదా, విజయలక్ష్మి, కొండారెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు ఎం.వెంక టాద్రి, బి.నాగయ్య, జి.వెంకట్ రెడ్డి, ఏ.కృష్ణారెడ్డి, ఏ.గురవయ్య, టి.సతీష్, ఆర్.రమేష్, లింగయ్య, వెంకట కోటమ్మ, జగన్నాధపురం పార్టీ కన్వీనర్ వీరబ్రహ్మాం, శాఖ కార్యదర్శి బి.వెంకన్న, వి.వీరబాబు, ఖాజాబీ, సీమ శ్రీను, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కు ఘన స్వాగతం



**కోదాడ ప్రభాతవార్త:** కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో వరద తాకిడికి గురై చెరువు కట్టలకు కాలువలకు జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదివారం కోదాడకు చేరుకున్నారు. హెలిపాడ్ వద్ద మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, నాయకులు చింతలపాడు శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. కోదాడ నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు

**నడిగూడెం,సెప్టెంబర్15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో నేడు వినాయక నిమజ్జన నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. నవరాత్రుళ్ళు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో చేపట్టారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్ళలో విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రుళ్ళను ఘనంగా చేశారు. నిత్యం పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానాలు చేపట్టారు. నేడు నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి గావించారు. చెరువుల్లో మాత్రమే వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని పోలీసు శాఖ అధికారులు సూచించారు సాగర్ ఎడమ కాలువలో మాత్రం నిమజ్జనం చేయవద్దని అన్నారు. ఈ మేరకు పోలీసు అధికారులు గట్టి నిఘా ఉంచారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తు న్నారు. నేడు నిమజ్జనానికి గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో లడ్డూ వేలంపాట పూర్తి చేశారు. రూ.5వేల నుంచి పెద్ద మొత్తంలో లడ్డూ వేలంపాట పాడారు. నేటి నిమజ్జనంతో వినాయక చవితి వేడుకలు ముగియనున్నాయి.

# సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరించాలని చూస్తుంది: తుమ్మల వీరారెడ్డి





నల్లగొండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిసుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని 20వ వార్డు పెద్దబండ సెంటర్‌లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ ప్రజానాట్యమండలి శౌర్యయాత్ర బృందంచే కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ దొరలు, జాగిర్దారాలు, జమీందారులు గ్రామీణ ప్రజల మాన ప్రాణాలను దోచుకునే వారని అన్నారు. వారిపై చాకలి ఐలమ్మ అరుట్ల కమలాదేవి మల్లు స్వరాజ్యం లాంటి వారెందరో వీరులు తిరుగుబాటు చేసి తిప్పికొట్టారని అన్నారు. వెట్టిచాకిరి చేయించుకున్నారని అన్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వంతో తెలంగాణ పోరాట ఆయుధాలు చేతబట్టి నిజాం రాజును దొరల భూస్వాములను తరిమికొట్టినారని అన్నారు. దోపిడికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందు ముస్లిం మత కొట్లాటగా చిత్రీకరిస్తున్న బీజేపీ విధానాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. 4000మంది నాటి పోరాటంలో అమరులై, 3వేల గ్రామాలు విముక్తి చేసి గ్రామ స్వరాజ్యాలు ప్రకటించడం జరిగిందనా న్నరు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, పాక లింగయ్య, దండెంపల్లి సరోజ, బూతం అరుణ, మధు, సీఐటీయు జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యాక్షులు వేల్పుల వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యురాలు చింతల విజయ, సీపీఎం పట్టణ నాయకులు మన్నె శంకర్, తేలకలపల్లి శ్రీను, రాధాకృష్ణ, మంజుల బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 14వ మైలు వద్ద వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:



వినాయక చవితి సందర్భంగా అయా మండపాల్లో గత 9 రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు , నల్లగొండ జిల్లా కేంద్రంలోని వినాయక విగ్రహాలను, నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లోని విగ్రహాల నిమజ్జనానికి సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలు వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈసందర్భంగా మున్సిపాల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ సోమవారం 14వ మైలు వద్ద సుమారు 400 నుంచి 500 వరకు విగ్రహాలను నిర్వాహకులు నిమజ్జనం చేయ నున్నట్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భారీ విగ్రహాలకు క్రేన్లను ఏర్పాటు చేసినట్లు, సర్కిల్‌కు సంబందించి 50 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు విద్యుత్, రెవిన్యూ, ఆరోగ్య, మున్సిపాలిటీ అది కారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేలంలో గణనాథుడి లడ్డు ప్రసాదం దక్కించుకొన్న రాజు, అశోక్

పెద్దవూర, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



పెద్దవూర మండలంలోని మల్లెవానికుంట తండాలో యువసేన ఆధ్వర్యంలో పెట్టిన వినాయకుని పెద్ద లడ్డు పాట ఏకంగా రూ. 2.25లక్షలకు రమావత్ రాజు, చిన్న లడ్డును రూ.1లక్షల16వేలకు దక్కించుకున్నారు. నల్లగొండ జిల్లాలోనే అత్యధికంగా వేలం పాటకు పోయిన లడ్డూ ఇదే కావడం విశేషం. కాగా ఈ వినాయకుడి లడ్డు పాట అనేది రూ.40 నుంచి స్టార్ట్ అయి రూ.3లక్షల41వేలకు వెళ్లడం గమనార్హం. అయితే లడ్డుపాట పాడిన ప్రతి కుటుంబంలో మంచి జరగడంతో అందరూ లడ్డు దక్కించుకోవడానికి పోటీపడుతున్నారని తండా వాసులు తెలియజేశారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆసరా పింఛన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలో నూతనంగా ఏర్పడిన పోతినేని గ్రామపంచాయితీ పరిధిలో ఆసరా పింఛన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజల ఇక్కట్లను తీర్చాలని సామాజిక కార్యకర్త అక్షర వెలుగు స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ భీంపాక సైదులు అన్నారు.గ్రామంలోని వృద్ధులు వితంతువులు పక్క గ్రామమైన యడవెల్లి గ్రామానికి వెళ్లి పింఛన్‌ను తీసుకోవాల్సి వస్తుందని, అక్కడ ఏదైనా ఇబ్బంది తలెత్తితే తిరిగి వచ్చి మళ్ళీ అక్కడికి వెళ్ళడం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినది అని అన్నారు.వారి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఆసరా పెన్సన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. చంద్, బొడ్డు పల్లి లింగయ్య, నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో స్థానిక వాసవీ భవన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం విఘ్నవినాయకుని సన్నిధిలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం లక్ష్మీగణపతి హోమం కార్యక్రమంలో దంపతులు పాల్గొని నిర్వహించారు.హోమం పూర్ణాహుతి తదుపరి తీర్థ ప్రసాద వినియోగం అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.నార్కట్పల్లి మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య పూజాది కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు, ఇడుకుళ్ళ భిక్షమయ్య, పసునూరి పాండురంగయ్య, అలంపల్లి కిషన్, గంధం భాస్కర్, బండారు రమేష్, గర్రె వెంకన్న, కందగట్ల శ్రీనివాస్, పబ్బతి ప్రసాద్, ఇడుకుళ్ళ సంపత్, పసునూరి దయాకర్, దేవరశెట్టి నారాయణ, బండారు రాంబాబు, పసునూరి శ్రీనివాస్, సూరా రేణుకుమార్, పసునూరి రమేష్, నల్లగొండ శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, మహిళలు , గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:



భక్తి శ్రద్ధలతో ప్రజలు గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ 4,5వ వార్డులో ఎస్ఆర్ యూత్ సాయినగర్ వద్ద ఏర్పాటు చేసిన గణనాదుని వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలలో భక్తి భావం పెరిగిందని ఇది సమాజంపై ఎంతో మంచి ప్రభావాన్ని చూపి స్తుందన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ సలహాదారులు పిల్లి అంజ నేయులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మజాహార్ మొయినుద్దీన్, శేఖర్‌రాజు, చల్లా మట్టారెడ్డి, పొదిల శ్రీను, జూపల్లి వెంకటేష్, మునినాయక్, ఎస్ఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునకొండను సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

నాగార్జునసాగర్ 15 ప్రభాతవార్త

ప్రపంచంలోనే రెండవ ఐలాండ్ పురావస్తు మ్యూజియం అయిన నాగార్జునకొండను ఆదివారం నాడు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కె.సుజన కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా నాగార్జునకొండ మ్యూజియం సందర్శించిన అనంతరం నాగార్జున కొండపై ఉన్న పునర్నిర్మిత కట్టడాలైన సింహాల విహారము, మహా స్థూపము, అశ్వమేధ యజ్ఞశాల మొదలగు ప్రాచీన కట్టడాలను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ చారిత్రక విశేషాలను వివరించారు. వీరితో పాటు స్థానిక సిఐ బీసన్న, ఎస్ఐ సంపత్‌గౌడ్, నిడమనూరు కోర్టు సూపరిండెంట్ చంద్రశేఖర్ శర్మ, ఆర్ఐ దండా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# బిజెపి నూతన సభ్యత్వం ప్రారంభం

*మర్రిగూడ,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :*

మర్రిగూడ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుపాత్లావత్ రాజేందర్ నాయక్ అధ్యక్షతన ఆదివారం నూతన సభ్యత్వ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో,ప్రతి బూతులో 200 మందికి పైగా సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. దేశంలో అతిపెద్ద పార్టీగా భారతీయ జనతాపార్టీ అవతరించ బోతుందని ,ప్రతి ఒక్కరూ భాగస్వాములై రాబోయే రోజుల్లో మునుగోడులో పంచాయతీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయాలని ,అందుకు కార్య కర్తలు కష్టపడి ప్రతి బూత్ మన భవిష్యత్ అని మండలంలో ప్రతి కార్యకర్త సమయపాలనతో ఈ కార్యక్రమంలో పాల్గొని భారీ సభ్యత్వ నమోదు చేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి



బోయపల్లి రాజుగౌడ్,మండల సీనియర్ నాయకులు పందుల రాములుగౌడ్, వేనేపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సిలువేరు వెంకటేష్,చేపల వెంకటేష్, ఓబిసి మోర్చా అధ్యక్షులు పగిళ్ల లింగస్వామి,అంబాల రమేష్, మండల కార్యదర్శి శోభన్‌బాబు,దళిత మోర్చా అధ్యక్షులు చల్లం శంకర్,బూత్ అధ్యక్షులు సురేష్,శ్రీనివాస్,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# వామపక్ష పార్టీలకు దిక్సూచి సీతారాం ఏచూరి

..ఏర్పుల యాదయ్య




**మర్రిగూడ,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :**సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారం ఏచూరి మరణం యావత్ భారత రాజకీయాలకు తీరని లోటని వామపక్ష ఉధ్యమాలకు దిక్సూచిలాంటి గొప్ప నాయకుడిని కోల్పాయమని సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో పార్టీ మండల కమిటి సమావేశం నీలకంఠ రాములు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ భారత రాజకీయాలను గాడిలో పెట్టడంలో వామపక్ష ప్రజాతంత్ర ఉధ్యమాలకు దిశ నిర్ధేశం చేయడంలో సీతారాం ఏచూరి పాత్ర కీలకమన్నారు.ప్రభుత్వ రాజకీయ విధానాలపట్ల అవగాహన కల్పించిన గొప్ప మేధావని అన్నారు.నేటి తరం నాయకులకు ఆయన జీవితం ఆదర్శ ప్రాయం అన్నారు.మర్రిగూడ మండలంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ మహాసభలు ఈ నెల 22నుండి 30వ తేదీవరకు నిర్వహించాలన్నారు.ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య,చెల్లం ముత్యాలు,గిరి,విష్ణు,శిరసవాడ ఎల్లయ్య పాల్గొన్నారు.

# సాయి సంజీవని హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

*చండూరు,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :*



చండూరు మున్సిపాలిటీలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన సాయి సంజీవని హాస్పిటల్‌ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో నాణ్యమైన వైద్యం అందించాలని , హాస్పిటల్‌కు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేవిదంగా వైద్య సేవలను అందించి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు మాస కృష్ణ,డాక్టర్లు మాస ప్రశాంతి, మాస శ్రీనివాస్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,గంట సత్యం,మాజీ సర్పంచులు కలిమికొండ పారిజాత జనార్ధన్,భూతరాజు ఆంజనేయులు, నల్లగంటి మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# రామాపురంలో అన్నదానం

*నడిగూడెం,సెప్టెంబర్15,ప్రభాతవార్త :*



మండలంలోని రామాపురంలో ఆంజనేయస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఫార్టీ నడిగూడెం మండల అధ్యక్షుడు బూత్కూరు వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. అన్నదానం అన్ని దానాల కెల్లా గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లోహిత్‌రెడ్డి, అరవింద్, గౌతమ్, సైదులు, వెంకటప్పరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, గోపి, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి




**చండూరు రూరల్,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :** చండూరు మండల పరిధిలోని ఇడికుడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కడారి లక్ష్మణ్ యాదవ్ తల్లి కడారి రాములమ్మ ఇటీవల మృతి చెందారు. వారు ఆదివారం నిర్వహించి దశదిన కార్యక్రమానికి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్,మున్సిపాలిటీ చైర్మన్ దోటి సుజాత వెంకన్నయాదవ్, మాజీ సర్పంచ్ సాపిడి రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి గంట సత్యం,మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, గుండ్రపల్లి మాజీ సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని సన్నిధిలో భక్తులకు అన్నదానం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని అమ్మనబోలు గ్రామంలోని ఎస్సీ కాలనీ మరియు పాత బస్టాండ్ ఆవరణలో నెలకొల్పిన వినాయక మండపాలలో విఘ్నేశ్వరుని సన్నిధిలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఉత్సవాలలో భాగంగా స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమాలను ప్రారంభించారు.కార్యక్రమాలలో జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, ఎంపిటిసి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు పరశురాం, రాపోలు వెంక టేశం, జక్క మురళి, అర్చకులు శివ ప్రసాద్ చారి, డా॥పోచం వెంకటేశ్వర్లు, స్వామి గౌడ్, కాటన్ గౌడ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



మునుగోడు వార్త

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

*చండూరు రూరల్,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :*



చండూరు పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర నగర్‌లో ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా 9వ రోజు మండపం ముందు మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహకులు పున్న సైదులు,రాపోలు సత్యనారాయణ, చిలుకూరి అశోక్ ,గుంటి యాదగిరి, వేషాల వెంకటేశం,పాలకూరి నరసింహ,ఆనందపు పెంటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు

*చండూరు,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :*



చండూరు మున్సిపాలిటీలోగల అయ్యప్ప నగర్‌లో గణపతి స్వామివారి 9వ రోజు ఆదివారం నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అయ్యప్పస్వామి గుడిలో గణపతి పూజలో వడ్డేపల్లి కుమార్ స్రవంతి దంపతులు, నాంపల్లి శేఖర్ శోభ దంపతులు గణపతి స్వామివారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు చెరుపల్లి ప్రవీణ్‌శర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న,అయ్యప్ప కాలనీ చైర్మన్ నలపరాజు వెంకన్నగౌడ్, పన్నాల లింగయ్య యాదవ్, భీమనపల్లి శేఖర్ గౌడ్, బుచ్చాల ప్రవీణ్‌గౌడ్,భూతరాజు దశరథ, గురుజాల ధనయ్య,కారింగు ఆంజనేయులు గౌడ్, కొయ్యూరు అనిల్‌గౌడ్, పన్నాల శ్యామ్,బద్దెల శీను, మహిళలు,భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# డిబి పల్లిలో బెల్టుషాపు నిర్మూలన కమిటి

**మర్రిగూడ,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :** కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామశాఖ అభివృద్ధి కమిటి,బెల్టు షాప్ నిర్మూలన కమిటిని ఆదివారం వేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీను, మాజి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మలిగిరెడ్డి గోపాల్‌రెడ్డిల సమక్షంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా గొడ్డెటి నరసింహ, ఉపాధ్యక్షులుగా జిల్లా నాగేష్, కార్యదర్శి కర్నాటి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి చిలువేరు నరేష్,కోశాధికారి గొరిగ శ్రీకాంత్‌లను ఎన్ను కున్నారు. 3 బూతులకు కలిపి 45 మందిని ఎన్నుకున్నారు.ఈ కార్య క్రమంలో మునగాల జగాల్ రెడ్డి, జిల్లా శంకర్,సైఏడ్ పక్రుద్దిన్, చిరుగోని యాదయ్య,ఒంటెద్దు నారాయణ రెడ్డి, మలిగిరెడ్డి వెంకట్‌రెడ్డి,గోవింద భిక్షం,మామిడి కృష్ణయ్య, జిల్లా కృష్ణయ్య, శ్రీశైలం,రమేష్, సురేష్,శీను, నరసింహ, హరినాథ్, పాపయ్య, యాదగిరి, రామచంద్రం,యాదయ్య, నాగరాజు, లింగస్వామి, శివాజి, జంగయ్య,కమల్ హాసన్,పాల్గొన్నారు.

# నేడు సాగర్ సందర్శించనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**నాగార్జునసాగర్ 15 ప్రభాతవార్త** పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే కుటుంబ సమేతంగా సందర్శించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌ను నాగార్జునకొండ మ్యూజియాన్ని బుద్ధవనాన్ని సందర్శించనున్నారు. వీరితో పాటు ప్రధాన న్యాయమూర్తి ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం.డి.అలీ మహమ్మద్ సర్ఫరాజ్ కూడా రానున్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సాగర్ సందర్శన సందర్భంగా నల్లగొండ జిల్లా న్యాయశాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, పర్యాటక శాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

# అత్యధిక సభ్యత్వ నమోదుకు కృషి చేయాలి : పజ్జూరి వెంకట్‌రెడ్డి

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి ఉయ్యాల లింగస్వామి ఆధ్వర్యంలో ఆపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించి నమోదు పత్రానలు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమ ఇంచార్జి పజ్జూరి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు, ప్రతి కార్యకర్త చురుకుగా వ్యవ హరించి మండలంలో అత్యధిక సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని చెప్పారు. బూత్ స్థాయిలో 200 మంది చొప్పున సభ్యత్వ నమోదుకు పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బొడిగె లక్ష్మయ్య గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కోరబోయిన లింగస్వామి, సభ్యత్వ నమోదు ప్రముఖులు కంబాలపల్లి సతీష్, పికె వెంకన్న, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి



పెద్దగోని అంజన్ కుమార్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి పున్న విష్ణు, శక్తి కేంద్ర ఇంచార్జిలు పొలిమెర నర్సింహ, గట్టోజు నరేంద్రచారి, అంశల అనిల్, సత్య నారాయణ, సాగర్ల వెంకటేష్, రావుల దినేష్, ఊడుగు శ్యామ్,పానుగుళ్ళ వెంకటేష్, గురిజ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయకుడికి పూజలు... అన్నదానం

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదో రోజైన శనివారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని తెలంగాణ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడిని ఆగ్రామ మాజీ ఎంపిటిటి సభ్యుడు కొయగూర నర్సింహ గౌడ్ శారద దంపతులతో పాటు కుటుంబ సభ్యులైన కొయగూర వెంకటేష్ గౌడ్, మంజుల, మునుకుంట్ల వెంకటేశం శిరీష దంపతులతో కలిసి దర్శించు కొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ



విఘ్నాలను అధిగమించి జయమును కలిగించే వినాయకుడి ఆశీర్వాదాలతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, గ్రామం అభివృద్ధి పథంలో నడవాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆకాలనీకి చెందిన కంకల కవిత, కీ.శే. వెంకటేశం, బత్తుల రాజు, పగిళ్ళ యాదయ్య, బండ మల్లయ్య, కంకల బీరుమల్లయ్య, షేక్ అక్బర్, దికొండ రమణయ్యల ఆర్థిక సహకారంతో నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. అన్ని దానాల్లో కల్లా అన్నాదానం గొప్పదని అన్నారు. ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని వారు సూచించారు. అదేవిధంగా ఆదివారం తొమ్మిదో రోజు మండపంలోని గణనాథుడి వద్ద ఆకాలనీకి చెందిన విద్యార్థులు, చిన్నారులు పాఠ్య పుస్తకాలతో పాటు విద్యాసామాగ్రిని పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, కాలనీవాసులు, భక్తులు ఉన్నారు.




## బొంగోనిచెర్వులో రూ. లక్ష పలికిన గణనాథుడి లడ్డూ

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలంలోని బొంగోనిచెర్వు గ్రామంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి చేతిలోని లడ్డూకు ఆదివారం వేలం నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన ఎంపల్ల రఘుమారెడ్డి విహారిక దంపతులు రూ. ఒక లక్షకు పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఆయనకు శాలువా కప్పి లడ్డూ మహాప్రసాదాన్ని అందజేశారు. అనంతరం గణనాథుడి శోభయాత్ర నిర్వహించి, నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



అత్యతం ఘనంగా వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో వినాయకుని విగ్రహాలను సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటి సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.కార్యక్రమంలో పల్లె రామాంజిరెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, బొల్ల సదానాందం , సోమనబోయిన వెంకన్న, కొంపల్లి సైదులు, లక్ష్మణ్, స్వామి చామకూరి , చేరుపల్లి రఘుపతి, ఏపూరి నర్సింహ్మా, పున్న నాగార్జున, గణేష్, మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*



సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెవైఎం మండల అధ్యక్షులు చెన్నోజు సాయికిరణ్ చారి డిమాండ్ చేశారు. మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో బిజెపి గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనా నుండి విముక్తి పొందిన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాగానే గోల్కొండ కోటపై సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగురవేసి అధికారికంగా విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బల్గురి వెంకటేష్‌గౌడ్, బుంగ రాజేందర్, ఆవుల సత్యనారాయణ, ఆవుల మహేష్, ఆవుల స్వామిగిరి , ఆవుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసరా అందించిన చేతులు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** మండలంలోని అమ్మనబోలు గ్రామ పంచాయిత పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గత కొన్ని నెలలుగా నడవలేని పరిస్థితిలో ఉండి ఇతరులపై ఆధారపడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న స్థానికులు అంబటి సైదులు, రావుల శ్రీహరి, కొండ లింగం ఆయనకు ట్రైసైకిల్ అందజేశారు.తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తనకు ఇంతటి సహాయం చేస్తున్న గ్రామ యువకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

### బిసిల కులగణన తరువాతే ఎన్నికలు

### అధిష్ఠానం ఆదేశాలను పాటించని రేవంత్



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** గత ఆరునెలలుగా చేసిన పోరాట ఫలితంగా బిసి రిజర్వేషన్ లేకుండానే ఎన్నికలకు వెళ్ళాలన్న రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా హైకోర్టు తీర్పు ఇచ్చేలా కృషి చేయగలిగామని జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీను అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఒక జాతీయ పార్టీ అయినా ఆ పార్టీ పెద్ద రాహుల్ గాంధీ సూచనలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి పాటించడం లేదని ఆయన ఆరోపించారు.ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సన్నాహాలు అంటూ ఆష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హడావిడిని తగ్గించుకోవాలని, బిసిల కులగణన, రిజర్వేషన్లు తేలేదాకా ఎన్నికలు నిర్వహించలేరని ఆయన అన్నారు.ప్రజలు మభ్యపడకూడదని, మన బిసిల రిజర్వేన్లు తేలేదాకా ఎన్నికలకు ఎవరూ సహకరించకూడదని, మోసపోవద్దని ఆయన అన్నారు.బిసిలకు జరుతున్న అన్యాయాన్ని వివరించి చేసిన పోరాట ఫలితంగా వచ్చిన తీర్పును ప్రభుత్వం గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింహ్మా, మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహ్మా, బూడిద మల్లికార్జున్ యాదవ్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, చెన్నారపు సత్తయ్య, మాదగంటి విజయ్, వడ్డెగోని నర్సింహ్మా, జాజుల భాస్కర్, అనంతుల సాయికుమార్, మండల బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన్‌ను పరామర్శించిన సిపిఐ(ఎం) నేతలు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి మాజి సర్పంచ్ నాంపల్లి జనార్ధన్ అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మండల సిపిఐ(ఎం) నాయకులు ఆదివారం గోపలాయిపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో వారిని కలుసుకుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.14 సంవత్సరాలు నార్కట్‌పల్లి సర్పంచ్‌గా ఉన్నతమైన సేవలందించి అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన గొప్పనాయకులని , అనారోగ్యంతో ఉండి కూడా పార్టీకి సేవలందిస్తున్నారని కొనియాడారు.పరామర్శించిన వారిలో మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటి సభ్యులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, సీనియర్ నాయకులు, మిర్యాల రాములు, బొల్లెద్దు సైదులు, మాదగోని సైదులు తదితరులు ఉన్నారు.



# గరిడేపల్లిలో పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా,రాస్తారోకో

- మృతదేహాన్ని రోడ్డుపై ఉంచి బాధితులు రాస్తారోకో
- బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలంటు డిమాండ్
- మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకోవాలి - గ్రామస్తులు
- 3గంటల పాటు రెండు వైపుల నిలిచిపోయిన వాహనాలు
- పోలీసులు, నాయకులు నచ్చచెప్పటంతో విరమించిన ధర్నా

*గరిడేపల్లి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం ఉద్రిక్తతకు దారితీసింది. ప్రభుత్వ ఎస్కార్ట్ వాహనం ఢీకొని ఒక వ్యక్తి చనిపోవటంతో బాధిత కుటుంబం ధర్నా, రాస్తారోకో చేపట్టగా వారికి గ్రామస్తులు అండగా నిలిచారు. గరిడేపల్లి మండలం వెంకట్రామపురం గ్రామానికి చెందిన కీసరి జీడయ్య(42) మోటర్ సైకిల్‌పై గరిడేపల్లి నుంచి అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న ప్రభుత్వ ఎస్కార్ట్ వాహనం ఢీకొంది ఈ ప్రమాదంలో జీడయ్య అక్కడికక్కడే చనిపోయాడు. మృతదేహానికి హుజుర్‌నగర్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. ప్రమాదానికి గురైన ప్రభుత్వ వాహనానికి ఇన్సు రెన్స్ ఉండదని తెలియటంతో పేద కుటుంబానికి చెందిన వ్యక్తి చనిపోయాడని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటు బాధితులు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో ఉంచి మిర్యాలగూడ - కోదాడు ప్రధాన రహదారిపై ఉంచి గ్రామస్తులతో కలిసి కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగి రాస్తారోకో చేపట్టారు. మొదట పోలీసులు, గ్రామ నాయకులు ఎంత చెప్పినా బాధితులు వినలేదు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ధర్నా ఆపేదిలేదని భీష్మించుకున్నారు.ప్రమాదానికి కారణమైన వాహనం నంబర్ ప్లేట్ తొలగించారని, డ్రైవర్‌ను ఎక్కడకు పంపిచారని బాధితులు, గ్రామస్తులు పోలీసులతో గొడవకు దిగారు.ప్రభుత్వ వాహనం అయితే ఎవరినైనా చంపుకుంటు పోతారా అని వాగ్వివాదానికి దిగారు. వాహనానికి ఉన్న నంబర్ ప్లేట్‌ను ఎందుకు తొలగించారని ప్రశ్నించారు.ఈసందర్భంగా గరిడేపల్లి ఎస్ఐ నరేష్ బాధితులకు నచ్చచెప్పే ప్రయత్నంలో పెద్ద ఎత్తున జనం గుమిగూడటంతో తోపులాట జరిగింది. ఈక్రమంలో ఎస్ఐని నెట్టివేశారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఈసమయంలో గరిడేపల్లి మండల నాయకులు పయిడిమర్రి రంగనాథ్,పెండెం శ్రీనివాస్‌గౌడ్, త్రిపురం అంజన్‌రెడ్డిలు వెంకట్రామపురం గ్రామస్తులకు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా వినకపోవటంతో అసహనానికి గురైన పోలీసులు మృతదేహం కలిగివున్న వాహనాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. అదే సమయంలో హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు స్పెషల్ పోలీసులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మళ్లి నాయకులు, సిఐ.ఎస్ఐ కలిసి బాధిత కుటుంబ సభ్యులను, గ్రామానికి చెందిన నాయకులతో మాట్లాడి బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పటంతో శాంతించిన బాధితులు రాస్తారోకో విరమించారు. సుమారు 3గంటల పాటు రాస్తారోకో నిర్వహించడంతో మిర్యాలగూడ - కోదాడు ప్రధాన రహదారిపై ఇరువైపుల పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. 3గంటల పాటు నిలిచిపోవటంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. రాస్తారోకో విరమించిన అనంతరం పోలీసులు ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. చనిపోయిన కీసరి జీడయ్యకు భార్య ఇద్దరు కుమారులున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.







# ఆలేరు అభివృద్ధి జరగాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చెయ్యాలి

*ఆలేరు ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఏర్పడినప్పుడు 1952 సంవత్సరంలో ఆలేరు అసెంబ్లీగా ఏర్పాటు కావడం జరిగింది. కానీ ఆరోజు నుండి వరకు అన్ని రంగాలలో విద్యారంగం, వైద్యరంగం, వ్యాపారం, పారిశ్రామిక రంగం అన్ని రంగాల్లో పూర్తిగా వెనకబడి పోయినదని, ఆలేరు అభివృద్ధి జరగాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తప్ప వేరే అవకాశం లేదు దీని దృష్టిలో పెట్టుకొని గత ఐదు సంవత్సరాలు నుండి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహిస్తున్నామని, భోనగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో 12 మండలాలు ఉండడం వల్ల అధికారులకు పని భారం పెరిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, దీని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం కలెక్టర్ అనితా రామచంద్ర ఆధ్వర్యంలో సర్వే చేపించి ఐదు మండలాలను ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట,



మోటకొండూరు, గుండాల ఈ ఐదు మండలాలను విడదీసి ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని, కానీ నేటి వరకు అమలు కాలేదు, గత బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 2021వ సంవత్సరంలో స్థానిక గెస్ట్ హౌస్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి త్వరలో ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తున్నామని, అధికార ప్రకటన చేయడం జరిగిందని, అలాగే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని, మరి బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు 9 నెలలకు వస్తుందని, మరి ఇంతవరకు అధికార ప్రకటన రాలేదని, ఎమ్మెల్యే నుండి ఎలాంటి స్పందన లేదని, ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆలేరు ప్రజలకు హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు సంబంధించిన అధికార ప్రకటన విడుదల చేయించాలని డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు.

# క్షయ వ్యాధి నిరోధక టీకాల ఇంటింటి సర్వే

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో క్షయవ్యాధి నిరోధక టీకాల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహించి క్షయ వ్యాధి నివారణ కోసం టీకాల పంపిణీ కోసం సర్వేను నిర్వహించినట్టు తెలిపారు. దశల వారీగా బీసీజీ టీకాను అందజేయనున్నట్టు తెలిపారు. ప్రతి నెల నిర్వహించే సమావేశంలో భాగంగా సర్వేను నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, ఎంపీ హెచ్ఏ ఫిమేల్ కరీంబి, ఆశా వర్కర్లు మంజుల, భాగ్యశ్రీ, స్వరూప, విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహ్మాద్ ప్రవక్త జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

-రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ప్రాణదాతలుగా నిలుస్తున్న మిలాద్ కమిటీ
-మిలాద్ కమిటీ సేవలు ప్రశంసనీయం
-గంగా జమున తహజీబ్‌కు నిదర్శనం
-నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి

*నల్లగొండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ నందు మహ్మాద్ ప్రవకత జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ఎన్నో ఏళ్లుగా గంగా జమున తహసీబ్ ఉంది. దానికి నిదర్శనం చాలా మంది యువకులు ఆదివారం మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మిలాద్ ఉన్‌నబీ బ్లడ్ డోనేషన్ క్యాంప్‌లో కులమతాలకు అతీతంగా యువకులు పాల్గొని రక్తదానం చేయడం చాలా సంతోషదాయకమని మహ్మాద్ వేలాది తెగల్ని ఒకే గొడుగు కిందకు తెచ్చారు. పగద్వేషాలతో రగిలిపోయే వారి మధ్య ప్రేమ అనురాగాలను నెలకొల్పి వారి మధ్య అనురాగ బంధాని న్న నెలకొల్పారు. మూఢనమ్మకాల అంధకారం నుంచి మత భావనను తొలగించి ఆధ్యాత్మికతను క్రియాత్ మ్మక జీవితపు సుభిపాల క్షేత్రంలో రప్పించి గొప్ప సంస ్కర్త అయ్యారు. ఇటువంటి మహ్మాద్ ప్రవక్త జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శంగా తీసుకోవాలని, భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశంను కులమతాలకు అతీతంగా సోదర భావంతో ప్రతి ఒక్కరు కలిసి ఉండాలని తెలియజేశారు. మిలాద్ కమిటీ గత పది సంవత్సరాలుగా ప్రవక్త జన్మదిన వేడుకల్లో భాగంగా ఎన్నో సేవా కార ్యక్రమాలు నిర్వహిస్తూ నల్లగొడలో నిరుపేద ప్రజలను ఆదుకుంటూ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతో మంది అత ్యవసర సమయంలో ప్రాణదాతలుగా నిలుస్తున్నారని మిలాత్ కమిటీకు అభినందించారు. పట్టణ ప్రజలందరికి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతియుతమైన వాతావరణంలో పట్టణ ప్రజలు పండగ నిర్వహించుకోవాలని సూచించారు. మిలాద్ కిమటీ సభ్యులు మాట్లాడుతూ మహ ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్ ఉన్ నబి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అపర్ణబ్లడ్ సెంటర్ సహకారంతో బ్లడ్ డోనేషన్ క్యాంపు నిర్వహించామని దాదాపు 150మందికి పైగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారని తెలిపారు. ఇదే కాక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించామని మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నల్లగొండ ప్రజలు అని ్న రకాలుగా సహకరిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ సురేష్, సీపీఎం సీనియర్ లీడర్ హాశం, టీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ లీడ్ జాఫర్, మిలాద్ కమిటీ ప్రసిడెంట్ ఎండీ మసిఉద్దీన్ అడ్వకేట్, మిలాద్ కమిటీ వైస్ ప్రసిడెంట హబీబ్ మహ్మాద్, సెక్రటరీ ఎండీ హబీబ్ ఉద్దీన్, ఎండీ అహ్మాద్ ఫసియోద్దీన్ ట్రెజరర్ అహ్మాద్ ఇమ్రాన్ జాయింట్ సెక్రరటీ షేక్ ఆహ్మాద్, సమియుద్దీన్, రమేష్, జయబాబు, తబ్రేష్, జునేత్, శ్రీకాంత్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వారంలో నీటి పునఃరుద్ధరణకు చర్యలు

### -ప్రారంభమైన గండ్లు పూడ్చివేత పనులు

### -మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*నడిగూడెం,సెప్టెంబర్15, ప్రభాతవార్త :*

మండలంలోని కాగిత రామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడడంతో ఆదివారం గండ్లు పూడ్చివేసే పనులను ప్రారంభించారు. రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వారం రోజుల్లో పనులు పూర్తిగావించి సాగర్ నీటి పునఃరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతుల పరిస్థితిని గుర్తించి పనులు వేగవంతం చేశామని అన్నారు. రేయింబగళ్ళు పనిచేసేందుకు ఏజెన్సీ ముందుకొచ్చిందని అన్నారు. రాత్రి వేళల్లో పనులకు ఆటంకం కలుగకుండా ఫ్లెడ్‌లైట్లు ఏర్పాటు చేశారని అన్నారు. వారంలో కాలువలో నీళ్ళు పారుతాయని హామీ ఇచ్చారు. రైతులు నష్టపోకూడదనేది ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ప్రభుత్వం సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 773 చోట్ల చెరువులకు, కాలువలకు గండ్లు పడగా గుర్తించి యుద్ధప్రాతిపదికపై పనులు చేపట్టామని అన్నారు. పలు చోట్ల పంప్‌హౌస్‌లు ముంపునకు గురయ్యాయని అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బూరుగుగడ్డ, నల్లచెరువు, చౌటపల్లి, కోదాడ నియోజకవర్గంలో నారాయణపురం, ఆర్లగూడెం, రెడ్లకుంట మేజర్ ముత్యాల బ్రాంచ్ మేజర్ కెనాల్ పునఃరుద్ధరణ పనులు వేగవంతం చేశామని అన్నారు. వరదలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలకు రూ.10,300ల కోట్లు నష్టం వాటిల్లిందని అన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి సహాయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరదల్లో మృతిచెందిన కుటుంబాలకు రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విపత్తు సంబవించిన గంటల్లోనే క్షేత్రస్థాయిలో అదికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికనపై సహాయక చర్యలు చేపట్టిందని అన్నారు. నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, లింగారెడ్డి, రమేష్‌ప్రసాద్, మల్లేష్‌యాదవ్, రాజేష్, రవి, భిక్షపతి, ఎన్ఎస్పీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ యూత్ విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

### -పూజలో పాల్గొన్న చింతల, బూడిద బిక్షమయ్య

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని వద్ద నవరాత్రులలో భాగంగా ఆదివారం భారత రాష్ట్ర సమితి రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ సభ్యులు వారిని పూలమాల, శాలువాలతో సన్మానించారు. అనంతరం చింతల మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకొని శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నరముల శ్రీనివాస్, భీమరి నరసింహ, కుతాడి సురేష్, పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం

*ఆలేరు ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామం సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద మధ్యతరగతి ప్రజల కోసం దేశ ప్రధాని నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడన్నారు. రైతులకు పెట్టుబడి సాయం సంవత్సరానికి రూ.6వేలు బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నారు. ఎరువులు, విత్తనాలకు సబ్సిడీ అందిస్తున్నారు. అదేవిధంగా పంట బీమా, పేద ప్రజల ఆరోగ్యం కోసం 5 లక్షల వరకు ఆయుష్మాన్ భారత్ కార్డులను అందిస్తున్నారు. ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారు. కరోనాతో ప్రపంచంలోని అన్ని దేశాలు ఆర్ధిక మాధ్యంతో కొట్టుమిట్లాడుతుంటే మన దేశం మాత్రం ఆర్థిక పురోగతి సాధించి 5 స్థానంలో నిలిచిందన్నారు. అనంతరం పలువురికి బీజేపీ సభ్యత్వ నమోదు కార్డులను అందించారు. ప్రపంచంలోనే ఎక్కువమంది సభ్యత్వాలు ఉన్న అతిపెద్ద పార్టీగా బీజేపీ పార్టీ అవతరించిందన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదులో ఇప్పటికే గిన్నిస్ బుక్‌లోకి ఎక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, జిల్లా నాయకులు భోగ శ్రీనివాస్, కుమ్మరిండ్ల లక్ష్మి, కామెటీ కారి కృష్ణ, తెరాల శంకర్, తండ ప్రశాంత్, సురేందర్ రెడ్డి, నాయకులు మాసాపేట రాజు, మిట్టపల్లి భాస్కర్ గౌడ్, నేరెళ్ల రాజు, కృష్ణ హరి, ములుగు రాజు, అంకం రాజు, వడ్డేపల్లి కిషన్, శంకర్, మధు, సతీష్ గౌడ్, సోమిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, స్వామి, శ్రీను, శ్రీకాంత్, పరశురాములు, భాను, అమరేందర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వెల్మజాల గ్రామంఓల డప్పులు, కోలాటాలతో గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం వెల్మజాల గ్రామంలోని చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. అలాగే మండలంలోని మాసానిపల్లి, రామారం, గుండాల నూనెగూడెం గ్రామాల్లో వినాయకుడి మండపల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వెల్మజాల గ్రామంలోని కోలాట బృందానికి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సీజవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామిరెడ్డి, హాజ్ కమిటీ మెంబర్ ఎండి షర్ఫుద్దీన్, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్, వెల్మజాల మాజీ సర్పంచ్ దాస ప్రసాద్, గుండాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నేపర్తి యాదగిరి, కాంగ్రెస్ నాయకులు సూదగాని రామచంద్రయ్య, పొడిచేటి వెంకన్న, ఇమ్మడి దశరథ, దేవనబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## వెల్మజాలలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలోని వెల్మజాల గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు డప్పులు కోలాటాలతో గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి గౌడ్, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామిరెడ్డి, హజ్ కమిటీ మెంబర్ ఎండి.షర్ఫుద్దీన్, గుండాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నేపర్తి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదగాని రామచంద్రయ్య, పొడిచేటి వెంకన్న, ఇమ్మడి దశరథ, దేవనబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమ నాయకుడు జిట్టాకు ఘన నివాళులు

### -దశదిన కర్మలో పాల్గొని పార్టీలకతీతంగా నివాళులర్పించిన నాయకులు

### -భువనగిరి నడిబొడ్డులో జిట్టా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

### -భువనగిరి ఎమ్మెల్యే కుంభం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

ఉద్యమ నాయకుడు, జిట్ట బాల కృష్ణారెడ్డి దశదిన కర్మ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హర్యానా గవర్నర్ హాజరు కాగా స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు. పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన జిట్ట బాలకృష్ణారెడ్డి దశదిన కర్మలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఉద్యమ నాయకులు, కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.







# ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

**-మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

ప్రపంచ మేధావి, మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త, సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయడమే అయనకు ఘనమైన నివాళి అని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ అన్నారు.ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలోజిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయఅధ్యక్షులు సీతారా ఏచూరి మరణం విద్యార్థి ఉద్యమానికి, భారతదేశ వామపక్ష ఉద్యమాలకు తీరని లోటన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగావిద్యార్థి ఉద్యమాలు చేపట్టాలని, 1974లో ఎస్ఎఫ్ఐలో చేరిన సీతారాం ఏచూరి జెఎన్‌యులో చేరి యూనివర్సిటీ సమస్యలపై ఎన్నో పోరాటాలుచేశారన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బిసి సంక్షేమ హాస్టళ్లలో గురుకులాలు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేసి అనంతరం వినతిపత్రాలనుఅందజేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ ఈనెల 20,21,22 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో24గంటల దీక్షలకు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. ఈనెల 25న ఛలో హైదరాబాద్‌లో జరిగే విద్యార్థి మహాగర్జనకు విద్యార్థులు అధిక సంఖ్యలోహాజరై వారి హక్కులు సాధించుకునే వరకు విద్యార్థి ఉద్యమాలు నిరంతరం కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్, రమేష్, రవీందర్, జగన్,వీరన్న, చందు, నవదీప్, రాములు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పోరాటంతోనే ప్రజా మద్దతు పొందుతాం

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

దేశంలో నేడు మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలుచేస్తున్నారని, దాన్ని తిప్పికొట్టడమే కమ్యూనిస్టుల ప్రధాన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం గూడూరు ఉమ్మడి గ్రామపంచాయతీలో సిపిఎంశాఖల మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని, ప్రజా సమస్యల పోరాటలతోనే ప్రజా మద్దతు పొందుతారన్నారు. 6గ్యారంటీఅమల్లో జరుగుతున్న అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టుగా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శిముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వామపక్ష పార్టీల ప్రధాన నాయకత్వం మరణించినప్పుడు వారి పార్థివదేహాలను ఆయా వైద్య కళాశాలలకు దానం చేస్తున్నారని, ఏమత అవారాలకు సంబంధం లేకుండా చావును సైతం సమాజపరం చేయడం అంటే ఇదేనని, చనిపోయినతర్వాత కమ్యూనిస్టుల భౌతికదేహాలు కూడా ఈ సమాజానికి సేవ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, నాయకులు జగదీష్‌చంద్ర, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమ్‌రెడ్డి,రాగిరెడ్డి మంగారెడ్డి, సమన్వయ కార్యదర్శి బొగ్గారపు కృష్ణయ్య పిల్లుట్ల సైదులు, బొగ్గారపు శ్రీనివాస్, మంగ, గోపి, లింగయ్య, బాలాజీ, సత్యనారాయణ,శ్రీనునాయక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# నాగార్జునచారి తల్లి మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి మాతృమూర్తి గోవిందమ్మ(80) మృతి పట్ల మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం అమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి నాగార్జునాచారికుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అయన వెంట రాష్ట్ర నాయకులు స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుపొదిల శ్రీనివాస్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రె డ్డిలున్నారు. నాగార్జునచారిని పరామర్శించిన: మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావుమాతృ వియోగానికి గురైన బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు అన్నభీమోజు నాగార్జునచారిని ఆదివారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేనల్లమోతు భాస్కర్‌రావు పరామర్శించారు. అనంతరం గోవిందమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి,ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిబాబునాయక్, బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వీరకోటిరెడ్డి, బిఆర్ఎస్‌మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కరుణాకర్‌రెడ్డి, పూనాటి లక్ష్మీనారాయణ, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, గంగుల బిక్షంయాదవ్, చిర్ర మల్లయ్య, ఎండి షోయబ్‌లున్నారు.




## లారీ ఢీకొని విద్యార్థి మృతి

*నాగారం 15 ప్రభాతవార్త*

లారీ ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి స్టేజీ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణానికి చెందిన నసీమా అషబ్ దంపతుల కుమారుడు మహమ్మద్ అబ్బాకర్ (7) సెలవులలో తన అమ్మమ్మ ఊరు ఫణిగిరి గ్రామానికి వచ్చినాడు. కిరాణం షాప్ వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా సూర్యాపేట నుండి జనగాం వైపు వెళ్తున్న లారీ టిఎస్ 07 యుఎ 1278 ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యార్థి తాత యాకు పాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటివరకు కళ్ల ముందే ఉన్న కుమారుడు ఆకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.








## యాదగిరీషుని సేవలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని ఆదివారం తెలంగాణ ఎమ్మెల్సీ సీహెచ్.నవీన్ కుమార్(తీన్మార్ మల్లన్న) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణధికారి భాస్కర రావు వారికి దర్శన ఏర్పాట్లు గావించి, దర్శనానంతరం స్వామి వారి ప్రసాదం అందజేశారు.

## మృతురాలికి నివాళులు అర్పించిన నాయకులు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

పటంటణానికి చెందిన కందుకూరి సత్తెమ్మ ఆదివారం అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య స్థానిక నాయకులతో కలిసి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య, జెరిపోతుల భరత్, సట్టు సత్తయ్య, ఐతరాజు యాదయ్య, వడ్డెగోని నర్సింహ్మా, పుల్లెంల అచ్చాలు, వేముల నర్సింహ్మా, పుల్లెంల శ్రీను, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మంద మారయ్య, శంకర్, జాల సైదులు, తొలుసురు నర్సింహ్మా, సర్వర్, ప్రజ్ఞాపురం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన వేముల వీరేశం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఇటీవలి వివిధ కారణాలతో మృతి చెందిన మంద పద్మ, ప్రజ్ఞాపురం కోటయ్య, నిమ్మశెట్టి రాములు అకాల మరణం చెందారు .వారి మృతి పట్ల సంతాపం తెలుపుతూ నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ సంతాపాన్ని తెలిపారు.దూదిమెట్ల సత్తయ్య, జెరిపోతుల భరత్, సట్టు సత్తయ్య, ఐతరాజు యాదయ్య, వడ్డెగోని నర్సింహ్మా, పుల్లెంల అచ్చాలు, వేముల నర్సింహ్మా, పుల్లెంల శ్రీను, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మంద మారయ్య, శంకర్, జాల సైదులు, తొలుసురు నర్సింహ్మా, సర్వర్, ప్రజ్ఞాపురం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సివిఎన్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

గత కొద్ది రోజుల క్రితం వర్షాల కారణంగ ఆఇల్లు కూలిపోయి ఇప్పటికే ఎన్నో ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదరాలి కుటుంబం రోడ్డు పాలయ్యారని తెలుసుకుని వారికి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్‌సివిఎన్ ఫౌండేషన్ సేవలను చూసిన యడ్ల అరవింద్ వారి ద్వారా ఆ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆదివారం ఫౌండేషన్ సభ్యులు నగదు మొత్తాన్ని ఆ ఉటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలికిన

## .మండల నాయకులు,అధికారులు

మోతె,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :

నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామం వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాలువను గండిని పరిశీలించేందుకు హెలికాప్టర్‌లో వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి మండల పరిధిలోని మామిళ్లగూడెం టోల్ ప్లాజావద్ద కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో సంఘమిత్ర,ఆర్ఐ నిర్మల,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి,మాజి జెడ్పీటిసి పుల్లారావు, మాజి ఎంపిపి ముప్పాని ఆశ శ్రీకాంత్‌రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్,మామిడి వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెలుగు వీరన్న, మండల



సోషల్ మీడియా అధ్యక్షుడు అరపల్లి గణేష్ గౌడ్,ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు.

## గణనాధుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు

నూతనకల్,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో శ్రీశ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్ల అన్నదానం మిన్న అని, దైవ భక్తితోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రేటినేని శ్రీనివాస్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ



ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట చంద్రారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, పాల్వాయి పరుశురాములు , శంకర్ నాయక్, లవన్,శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## భక్తి శ్రద్ధలతో గణపతి హోమం

సూర్యాపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రములోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఆదివారం గణపతి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శ్రీలక్ష్మి గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు వంశీకృష్ణశర్మ మూల విరాట్ శ్రీ లక్ష్మి గణపతి స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. దేవాలయ మహామండపంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులపాటు జరుగు గణపతి హోమంలో భాగముగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మనపల్లి మురళీధర్, ఉపాధ్యక్షులు బెలిదె అశోక్, సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, కమిటీ సభ్యులు ముదిరెడ్డి లింగారెడ్డి, కక్కిరేణి పద్మ, భక్తులు పులుసు ఎల్లేష్, అశ్విని, ప్రభావతి, అశోక లక్ష్మి, ఇల్లందుల జగన్మోహన్, శ్రీదేవి, అమ్మవారి సేవకులు బచ్చు పురుషోత్తం, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేషుని శోభాయాత్ర

పెన్‌పహాడ్,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేషుని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ శోభ యాత్రలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ రంగులు పులుముకుని సంబరాలు చేశారు.విగ్రహాన్ని గ్రామంలో పురవీధులగుండా బాజాభజంత్రీల నడుమ ఊరేగింపుగా నృత్యాలు నిర్వహించి శోభాయాత్ర పూర్తయిన తరువాత మట్టపల్లి కృష్ణ నదిలో ఘనంగా నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు బోల్లికొండ వీరస్వామి, బచ్చలకూరి సైదులు,నరేష్,లింగయ్య,సైదులు,గోపి ,నవీన్, నాగార్జున , వీరస్వామి,రాంబాబు, మధు,లక్ష్మి,నాగలక్ష్మి,నాగమణి,నిర్మల,దుర్గ ,శిరీష, అనూష,మహేశ్వరి,సుజాత,సాలమ్మ,కలమ్మ,శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

### తూముల భుజంగరావు

పెన్‌పహాడ్,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :



మండలంలోని ప్రజలు భక్తులు ,గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మాజి మార్కెట్ చైర్మన్ ,టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన గణపతి వద్ద అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉంటే ఆధ్యాత్మికంగా ఎదుగుతారని భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారిని ఆయన అభినందించారు.ఆయనను కమిటి సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశయ్య, మాజి జడ్పీటిసి పిన్నని కోటేశ్వర్‌రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు దొంగరి సైదులు,గోపగాని శ్రీనివాస్, బొల్లేపల్లి ఉదయ్,పిన్నని సందీప్, పెదపోల్ సునీల్,నిమ్మల కనకయ్య, కమిటి సభ్యులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతవాతావరణంలో గణేష్ నిమజ్జనం

మోతె,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాలలో గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని స్థానిక ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్‌వారి సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు,ఉత్సవ కమిటి సభ్యులు నడుచుకుని ప్రశాంతంగా నిమజ్జనం పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. విగ్రహాలను తాగునీరు అందించేవాటిలో నిమజ్జనం చేయవద్దని,స్థానిక చెరువులు, కుంటలలో నిమజ్జనం చేయాలని ,డిజెలు, సౌండ్ సిస్టంలు బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు.దూర ప్రదేశాలలో నిమజ్జనం చేయడంవల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఎస్ఐ తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

## అన్నప్రసాద వితరణకు కూరగాయలు అందించిన మధు

పెన్‌పహాడ్,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని లింగాల గ్రామంలో విఘ్నేశ్వ యూత్ ఆధ్వర్యంలో మామిడి అంజయ్య ఇంటివద్ద ఏర్పాటు చేసిన గణేషుని విగ్రహం వద్ద ఆదివారం అన్న ప్రసాద వితరణకు బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు తనవంతుగా 5 వేల రూపాయల విలువల కూరగాయలను దాతగా అందించారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాలకన్నా మహాదానం అని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని తెలిపారు. యూత్ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి కేసరి శోభరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మామిడి సంధ్య,మామిడి కృష్ణయ్య,మామిడి సోమయ్య,కమిటి నిర్వాహకులు ,తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో గణనాధునికి పూజలు

చండూరు,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చండూరు మున్సిపాలిటీలో గల భగత్‌సింగ్ నగర్‌లో ఆదివారం ఏకాలపు నగేష్ లావణ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజారి భవాండ్ల కొండయ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకాలపు రామచంద్రంచ ఏకాలపు వెంకటేశం, బోడ రామలింగయ్య, గంట శివశంకర్,ఏకాలపు వైభవ్, శివ, గణేష్,అఖిలేష్,అనంతుల రోహిత్,కొరివి సిద్ధార్థ,తదితరులు పాల్గొన్నారు.

## కరకాయల గ్రామంలో అన్నదానం

మోతె,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :

మండల పరిధిలోని కరకాయల గూడెం గ్రామంలో సిద్ది వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



### -బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య గుప్త

గుండాల ప్రభాతవార్త:

కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు రావుల మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా మోదీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికి బీజేపీ సభ్యత్వం నమోదు ఇచ్చి ప్రజలను చైతన్య పరచవలసిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోపు జిల్లాలోనే అత్యధిక సభ్యత నమోదులో గుండాల మండలం ముందు వరుసలో ఉండాలని, అందుకు ప్రతి కార్యకర్త సైనికులు పని చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిత్యం రాష్ట్ర ప్రభుత్వ అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అరిగే లక్ష్మణ్, పింగళి విజయ్, బీజేవైఎం అధ్యక్షులు సింగారం రాజు, కిసాన్ మోర్చ అధ్యక్షులు కాశీ శ్రీను పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకొని అఖండ భారత్ లక్ష్యంగా పనిచేయాలి



### -మోడీ ఆధ్వర్యంలో భారత కీర్తి ప్రపంచవ్యాప్తంగా విరజిల్లుతుంది

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ పట్టణ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం విగ్నేశ్వరుని పూజా నిర్వహించిన అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా చేతుల మీదుగా పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాంకు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోగడీ ఆధ్వర్యంలో భారత కీర్తి ప్రపంచవ్యాప్తంగా విరజిల్లాలని కోరుతూ, సెప్టెంబర్ రెండవ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోదీ మొదటి సభ్యత్వంతో ప్రారంభమైన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రపంచంలో అత్యధికంగా కార్యకర్తలు కలిగిన పార్టీగా అవతరించిందని, దేశవ్యాప్తంగా ప్రతి కార్యకర్త బీజేపీ సభ్యత్వం తీసుకొని అఖండ భారత్ లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా సభ్యత్వ మహా ప్రముఖ్ సుర్వే లావణ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, నాయకులు చిట్టిపోలు శ్రీధర్, యాట వెంకటేష్, రాళ్ల బండి కృష్ణ చారి, కానుకుంట్ల రమేష్, తాడూరి బాల శంకర్, కొలిచెలిమి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి ప్రసాదాల క్యూఆర్ కోడ్ టికెట్లు అందుబాటులోకి




యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం, ఆలయ ఆదాయానికి గండిపడకుండా ఉండేవిధంగా చర్యలు చేపడుతూ భక్తులకు సులువగా స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు కొనుగోలు చేసే విధంగా నూతన టెక్నాలజీని ఉపయోగిస్తూ ఆన్లైన్ క్యూఆర్ కోడ్ టికెట్లను సోమవారం నుండి పూర్తిస్థాయిలో అందుబాటులోకి ఆలయ ఈవో భాస్కరరావు తీసుకువచ్చారు. ఈ పద్ధతిలో ప్రతిరోజు ఆలయంలో ఎంతో ప్రసాదం తయారు చేయబడుతుంది, ఎంత ప్రసాదం విక్రయించబడింది, ఎంత ప్రసాదం నిలువ ఉంది అనే సమాచారం క్షణాల్లో తెలుసుకునే విధంగా ఏర్పాటు చేశారు. భక్తులు కొనుగోలు చేసే ఒకే టికెట్లో వారికి కావలసిన అన్ని రకాల ప్రసాదాలను ఎంటర్ చేయబడుతుంది. భక్తుల కొనుగోలు చేసిన ఆ టికెట్‌ను ప్రసాద విక్రేశాలలో స్కాన్ చేయగా భక్తులు ఎన్ని రకాల ప్రసాదాలు ఎన్ని కొనుగోలు చేశారు అనేది స్క్రీన్ మీద కనిపిస్తుంది. దీంతో సులువగా భక్తులకు ప్రసాదం అందించడం జరుగుతుంది. గతంలో భక్తులు స్వామివారి ప్రసాదాలను కొనుగోలు చేయాలంటే మ్యానువల్ పద్ధతిలో టికెట్లు ఇచ్చేవారు. ఈ క్రమంలో చాలావరకు టికెట్ల విక్రయంలో అనేక పర్యాయాలు అక్రమార్కులు చేతివాటం చూపుతూ ఆలయ ఆదాయానికి గండి కొడుతూ ఉన్నారని, ఎన్నో మార్లు స్థానికుల చేత భక్తుల చేత విమర్శలు వినిపిస్తూ ఉండేది. ఈ క్రమంలో ఈ పద్ధతికి చెక్ పెట్టే విధంగా చర్యలు చేపట్టిన ఆలయ ఈవో భాస్కరరావు నూతన టెక్నాలజీ వాడుతూ పూర్తిగా ఆన్లైన్ టికెట్లను అందుబాటులోకి తేవడంతో అలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా పోతుండడంతో ఆలయ ఈవో భాస్కర్ రావు ఇటు స్థానికులు అటు భక్తుల చేత ప్రశంసలు పొందుతున్నారు.

## బేగంపేటలో అమరులకు నివాళులు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామంలో సీపీఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రైతన్న సాయుధ పోరాటాల సెప్టెంబర్ 11 నుండి 17 వరకు వారోత్సవాలలో భాగంగా బేగంపేటలో గ్రామంలో అమరవీరుల స్థూపాల దగ్గర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ.. బద్దం నర్సిరెడ్డి, జిట్టా రామచంద్ర రెడ్డి, మల్లయ్య, బలిజ వీరయ్య, మూల బాలయ్య, చదదీవు నారాయణ ఎంతోమంది సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో అమరవీరులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూల హరినాథ్, దేవి సత్తయ్య, మూల పోచయ, బహుపేట వెంకటయ్య, చిల్ల వెంకటయ్య, చెదదీవు రామస్వామి, ఒగ్గు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




## జిట్టా బాలకృష్ణ రెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

భువనగిరి ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ పోరులో ముందుండి పోరాడి అమరులైన జిట్టా బాలకృష్ణారెడ్డి ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పీర్జాజ్ గూడ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల శారద గౌడ్ అన్నారు. మంగళవారం ఆమె జిట్టా బాలకృష్ణారెడ్డి సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు.

## నూతన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌కు ఘన సన్మానం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఆదివారం నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణ స్వీకారం చేస్తున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ భువనగిరి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీలో సరైన గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన, మైనార్టీ వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ కడుపులో పెట్టి చూసుకుంటుందని, వాళ్ల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వడిచర్ల శరత్ యాదవ్, దాసరి మధు, ప్రభాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ సాయి మందిరంలో గణనాధునికి లక్ష ఉండ్రాళ్ళ సమర్పణ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల గణనాధునికి ఆదివారం లక్ష ఉండ్రాళ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులు లక్ష ఉండ్రాళ్లతో శ్రీ స్వామివారికి అభిషేకం చేశారు. లక్ష ఉండ్రాళ్ళ సమర్పణ విశిష్టతను ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. అంతకుముందు ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు శోభారాణి పుణ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి శ్రీ స్వామివారి శేష వస్త్రాన్ని అందించి సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులు మంగళహారతులతో వినాయక స్వామివారికి భక్తి పాటలు పాడుతూ పూజలు జరిపారు. ఈ

# బిసిలకు సామాజిక న్యాయం చేయాలి

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయానాయుడు**

నేరేడుచర్ల సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ బీసిలకు సామాజిక న్యాయం జరగడం లేదని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్రఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. ఆదివారం ఆయన పాలకీడులో విలేకరులతోమాట్లాడుతూ దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేదని, బిసిలను ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నారని అన్నారు. బిసిల మధ్య ఐక్యత కొరవడటం వల్లనే సామాజిక న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. త్వరలో చేపట్టబోయే జన గణనలో కులగణనను బిజెపి ఎందుకు వ్యతిరేకిస్తుందో ప్రజలకు తెలియజేయాలని, ఈవిషయంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మౌనం వీడాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిల రుణాల కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసి హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు చిలకరాజు శ్రీను, కొట్టు బాబు, కంబాల శ్రీనివాస్, గురవయ్య, కొట్టు ధనమ్మ పాల్గొన్నారు.

## సీతారం ఏచూరి మరణం సీపిఎం పార్టీకి తీరని లోటు

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



సీతారం ఏచూరి మరణం సీపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో సీతారాం ఏచూరి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం సీతారాం ఏచూరి చేసిన సేవలు మరువలేనివని, ఆయన మరణంపార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక కమ్యూనిస్ట్ కార్యకర్త పని చేయాలని ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, మాదూరి నర్సింహాచారి, గోపరాజు, పారుపల్లి శ్రీనివాస్, కట్ట కృష్ణారావు, శశికళ, బిందు, వెంకటేశ్వర్లు, అంజయ్య, గోపాల్‌రావు, మల్లమ్మ, అన్నపూర్ణ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

**- గ్రామ దేవత ముత్యాలమ్మకు మంత్రి ఉత్తమ్ ప్రత్యేక పూజలు**

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



పోంచర్ల ముత్యాలమ్మ అనుగ్రహం ప్రజలందరిపై కురిపించి అందరినీ సుఖ శాంతులతో అష్టైశ్వర్యాలతో దీవించాలని పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో ఎంతో వైభవంగా ప్రతి సంవత్సరం జరిగే ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఊరచెరువులో ఉన్నముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రజలు ప్రతి ఏడాది ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించి పూజలు చేస్తారని అన్నారు. గ్రామ దేవత కటాక్షం వల్ల ఈ ఏడాది పంటలు బాగా పండాలని అందరి సమస్యలు తొలగిపోవాలని, కోరిన కోర్కెలు నెరవేరాలని ఆశిస్తున్నానన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని తెలిపారు. ముత్యాలమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మినీ ట్యాంక్‌బండ్ పనులు ప్రారంభించి వచ్చే ఏడాదిలోపు ఊరచెరువును సర్వసుందరంగా తీర్చిదిద్ది పర్యాటక ప్రదేశంగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, తన్నీరు మల్లికార్జున్,తండు ప్రసాద్, దేవరం అనిత, కోడి ఉపేందర్, అట్లూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ జాతర

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)





హుజూర్‌నగర్ పాత తాలుకా కేంద్రం ముత్యాలమ్మ జాతర ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లిని ఆలయ కమిటి నిర్వాహకులు నూతన పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలమాలలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో మహిళ భక్తులు నైవేద్యాలు, బోనాలతో దేవాలయానికి వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. రైతులు, వ్యవసాయదారులు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల ప్రభలతో ఊరేగింపుగా వచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేసి పాడి పంట సుభిక్షంగా ఉండేలా దీవించాలని అమ్మవారిని మొక్కుకున్నారు. పట్టణానికి చెందిన భక్తులతోపాటు పలు పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, ఎరగాని నాగన్నగౌడ్, తన్నీరు మల్లికార్జున్‌రావు, కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, ములకలపల్లి రాంగోపి, అట్లూరి హరిబాబు, వేముల నర్సయ్య, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## రూ. 5 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

నేరేడుచర్ల సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి డిఎంఎఫ్ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు కాగా ఆదివారం సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, మాజీ జడ్పీటిసిలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోదాల వెంకటసైదులు, మార్కెట్ డైరెక్టర్ పడగపాటి సైదిరెడ్డి, నాయకులు శ్రీను, సైదులు, నరసింహా, వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్, గోపాల్‌రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదానం

నేరేడుచర్ల సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రంగారెడ్డి నగర్‌లో కొలువుదీరిన గణేష్ మండపం వద్ద ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కొణతం లచ్చిరెడ్డిలు ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇనపాల పిచ్చిరెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, కాలం నాగయ్య, చిట్యాల శ్రీను, గుమ్మడెల్లి వెంకన్న, కొణతం ఆదిరెడ్డి, కొణతం రాంరెడ్డి, రవి,గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామి వారికి ఘనంగా పంచామృత అభిషేకములు

**- 21 రకాల నైవేద్య ప్రసాదాలు ఆరగింపు**

మేళ్లచెరువు సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల శ్రీవాసవి భవన్‌లో ఆదివారం నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 9వ రోజు 21 రకాల పత్రితో గరికతోఅర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, 21 రకాల నైవేద్య ప్రసాదాల ఆరగింపు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలను కొప్పురావూరి పూర్ణ, గజవెల్లి రవేష్ దంపతులు పీటలపై ఆశీనులు కాగా వేద పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద భాదితులకు సాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

*నకిరేకల్ 15 ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోజ్జర్స్ ఫౌండేషన్ వారు విజయవాడలోని కండ్రిగ వెళ్లి వరద బాధితులకు సాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. విజయవాడలోని వచ్చిన అకాల వర్షాలకు చాలా మంది తినడానికి ఆహారం లేదు మరియు ఉన్న బట్టలు, ఆహార పదార్థాలు వర్షంలో కోట్టుకపోయాయి. ఉండాడానికి నివాసం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికి చలించి నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు మేమున్నామని 300 కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలు, చీరలు అందించి మానవత్వం చాటుకున్నారు. చివరి వారంలో ఖమ్మం వెళ్లి వరద బాధితులకు సాయం అందించారు. మంచి పనులు చేస్తున్న వీరిని అందరు అభినందిస్తున్నారు. మేము అందరం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోని ప్రతి నెల రూ.200 జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు మా వాట్సాప్ గ్రూప్‌లో 255 సభ్యులు ఉన్నారని తెలిపారు.



గత 5 సంవత్సరాలుగా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ద్వారా ఇలా కష్టాల్లో ఉన్న కుటుంబానికి ఎంత దూరమైన వెళ్లి సహాయం అందించడం కన్న పుణ్య కార్యం ఏది లేదని ఇలా సేవ చేయడం చాలా సంతృప్తిని ఇస్తుందని అన్నారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

*గరిడేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త*

నమ్మిన సిద్ధాంతంకోసం పనిచేసి అమరులైన నాయకుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం కీతవారిగూడెం కార్యదర్శి బొల్లేపల్లి శ్రీనివాస్,సుందరి వీరరాఘవులు కోరారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన సీనియర్ సిపిఎం నాయకులు స్వర్గీయ ఆవుల పిచ్చయ్య 5వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈప్రాంత కమ్యునిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు పార్టీకి ఎనలేని సేవ చేసిన ఆవుల పిచ్చయ్య అందరికి ఆదర్శమన్నారు. ప్రజ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజా పోరాటాలలో పాలు పంచుకుని అమరులైన నాయకుల బాటలో నాయకులు, కార్యకర్తలు ముందుకెళ్లాలని కోరారు. ఇలాంటి ప్రజా



పోరాటాలలో పాల్గొని అమరుడైన ఆవుల పిచ్చయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూతం నాగరాజు, జుట్టుకొండ మట్టయ్య, పాలెల్లి రాఘవులు,ఆవుల సైదులు, ఇండ్ల వెంకటేష్, వెంకన్న, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ క్రీడలతో జీవన ప్రమాణాలు పెరుగుతాయి

**బీమనబోయిన యాదగిరి**

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

బ్యాడ్మింటన్ క్రీడలు ఆడడం వలన అనేక మానసిక, శారీరక ప్రయోజనాలు ఉన్నాయని బ్మాడ్మింటన్ క్రీడలతో సంతోషకరమైన మెరుగైన జీవన ప్రమాణాలకు బా ్యడ్మింటన్ క్రీడలు దోహదపడుతాయని పట్టణ కేంద్రానికి చెందిన యాప్ ఫ్యాషన్ యజమాని బీమనబోయిన యాదగిరి అన్నారు. పట్టణ కేంద్రంలోని శివజ్యోతి నగర్ బ్యాడి ్మంటన్ క్రీడాకారులకు యాప్ ఫ్యాషన్ ఆధ్వర్యంలో టీషర్ట్లు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడలతో హృదయం ఆరోగ్యంగా ఉంటుందని, బరువు తగ్గడంతో పాటు కండరాల సమస్య రాకుండా కీళ్ల మోకాల కాళ్ల నొప్పులు రాకుండా ఎముకలు పటిష్టంగా ఉంటాయనా ్నరు. రోజు బ్యాడ్మింటన్ ఆడే వారిలో శ్వాస కోస పనితీరు మెరుగుపడుతుందని దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా మానసిక ఆరోగ్య స్థితి మెరుగుపడుతుందని అన్నారు. శివజ్యోతి నగర్‌లో ప్రతిరోజు బ్యాడ్మింటన్ క్రీడలు ఆడటం ఎంతో సంతోషకరమనా ్నరు బ్యాడ్మింటన్ క్రీడకారుల శ్రేయస్సు కోసం టీషర్ట్లు



బహుకరించామన్నారు. శివజ్యోతి నగర్ కాలనీలో సీఐ ధనుంజయ , ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, పోలీస్ అదికారులు కూడా బ్యాడి ్మంటన్ క్రీడల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. అనంతరం బ్యాడ్మింటన్ క్రీడాకారులు టీషర్ట్ ్స బహుకరించిన దాతకు శాలువాతో ఘనంగా నిర ్వహించారు. ఈ కార్యక్రమంలో సైదానాయక్, సీతారాం నాయక్, పాశం వేణుగోపాల్ రెడ్డి, సురేష్, రాజేష్, కుందారపు సాయి, గురువారెడ్డి, మధు, శేఖర్ రెడ్డి, శివకుమార్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-సీఐ ధనుంజయ, ఎస్ఐ రాంమూర్తి**

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ ధనుంజయ, ఎస్ఐ రాంమూర్తి కోరారు. శనివారం రాత్రి స్థానిక భగత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని ముందు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల ప్రజలు విగ్రహాలను పీఏపల్లి మండలం అజ్మాపురం గ్రామంలో గల సాగర్ వెనుక జలాల్లో నిమజ్జనం చేయాలని, భక్తుల సౌకర్యార్థం ఇక్కడ తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేసాని లింగారెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, ఉట్కూరి వేమల్ రెడ్డి, కమిటీ సభ్యులు ఉట్కూరి శ్రీనివాస్ రెడి ్డ, మాద్గుల యాదగిరి, యర్రమాద గోవర్ధన్ రెడ్డి, కొరివి శ్రీనివాస్, కొడిదాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ పూజలో పాల్గొన్న సీఐ

*కొండమల్లేపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:*

వినాయక నవరాత్రులతో భాగంగా ఆదివారం పట్టణ కేంద్రంలోని గణేష్ నగర్‌లో కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ ధనుంజయ , ఎస్ఐ ముతా ్యల రాంమ్మూర్తి అనంతరం గణేష్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యఅ తిథులను శాలువాలతో ఘనంగా సనా ్మనించారు. ఈ సందర్భంగా



ధనుం జయ మాట్లాడుతూ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న మహాగణపతి పూజల్లో పాల్గొనడం ఎంతో సంతోషకరమన్నారు. వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తెలిపారు. గణేష్ నగర ఉత ్సవ కమిటీ ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార ్యక్రమంలో గణేష్ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు ముడిగ శేఖర్ యాదవ్, కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, కేతావత్ మునానాయక్, కోమండ్ల దశరథ, చిలుకూరి జగదీష్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, వెంకటాచారి, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా వామన జయంతి, భువనేశ్వరి జయంతి అర్చనలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంక టేశ్వర స్వామి ఆలయంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శం భులింగేశ్వ రస్వా మివారి ఆలయంలో, ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామాలయంలో ఆదివారం వామన జయంతి, భువనేశ్వరి జయంతి సందర్భంగా ప్రత్యేక అర్చనలు, పాలాభిషేకములు, కుంకు మార్చనలు, పారాయణములు,హారతులు, దైవనామ స్మరణ భజనలు, పలు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచ ార్యులు, చెట్లూరి వాసుదేవాచారు ్యలు, కొంకపాక శివవిష్ణువర్ధనశర ్మ, శివధనుంజయశర్మ, జ్యోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకట నారాయణ, బొర్రా రాజగోపాలం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

*తిరుమలగిరి 15 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని దాత ఆకుల లింగేందర్ గౌడ్ ఉమారాణి ఆధ్వర్యంలో వినాయకుని వద్ద ఆదివారం నాడు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, జమ్మిలాల్, శాగంటి రాములు, బత్తుల శ్రీనివాస్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కొత్తగట్టు రాజు, గిలకత్తుల సంపత్, పరుశరాములు, మల్లేష్, రోహిత్, సంతోష్‌రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఏచూరి మృతికి నివాళులు

*తిరుమలగిరి 15 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఏచూరి మృతికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏచూరి మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటని వారన్నారు. ఆయన చూపిన ఆశయ బాటలో అందరు పయనించాలని ఈతరం విద్యార్థులకు ఏచూరి జీవిత చరిత్ర పుస్తక రూపంలో వార్తల రూపంలో అందించాల్సి న అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదారి లింగయ్య, దూపటి రాములు, చిత్తలూరి సోమయ్య, తాతరపోయిన లింగయ్య, చిత్తలూరి నర్స య్య, పాలబిందెల సోమయ్య, దూపతి లింగయ్య, ఏపూరి రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



పెన్‌పహాడ్,15 సెప్టెంబర్,(ప్రభాతవార్త :

మండల కేంద్రం రామాలయం వీధిలో శ్రీ విఘ్నేశ్వర యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంవద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటి చైర్మన్ ,టిపిసిసి తూముల భుజంగరావు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటి సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.అదేవిదంగా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వీరమల్ల ఉపేందర్ బ్రదర్స్ రంగనేని లక్ష్మికాంతరావు, గుండపనేని ఊర్మిళ,గుండపనేని విద్యాసాగర్ నమ్మి సతీష్, పేరూరి వెంకటేష్, తండ నాగరాజు, ప్రభాకర్‌లను కమిటి సభ్యులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తూముల భుజంగరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమంఏర్పాటు చేయడం చాలా మంచి విషయమని , ఈ అన్నదానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కమిటి సభ్యులు జంజిరాల నరేష్, షేక్ నజీర్, శ్రవణ్,సాయి, కోటేష్,అమర్,చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం

మోతె,15 సెప్టెంబర్,(ప్రభాతవార్త :



అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పల మధుయాదవ్,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్సు మల్సుర్ అన్నారు.గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని మోతె మండలం సర్వారం గ్రామంలో సాయిబాబా గుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహంవద్ద బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని విగ్రహాలవద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి సౌభ్రాతుత్వాలు వెల్లివిరిసేలా ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా వాటిని వినాయకుని దీవెనలతో అధిగమిస్తూ సకల జన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి కావాలన్నారు.తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా,సుఖశాంతులతో జీవించేలా సర్వారం గ్రామ ప్రజలందరికీ ఆ ఏకదంతుని దీవెనలు అందాలని ఆయన గణపతిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో యూత్ కమిటి సభ్యులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ సాయం

మోత్కూర్ ప్రభాతవార్త:



విజయవాడలో వచ్చిన అకాల వర్షాలకు చాలా మంది తినడానికి ఆహారం లేక, ఉన్న బట్టలు, ఆహార పదార్థాలు వర్షంలో కొట్టుకపోయాయి, ఉండటానికి నివాసం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికి మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ మేమున్నమని విజయవాడ లోని కండ్రిగ అనే గ్రామంలో 500 కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు, కూరగాయాలు, చీరలు అందించి మానవత్వం చాటుకున్నారు. మంచి పనులు చేస్తున్న వీరిని అందరూ అభినందిస్తున్నారు. మాతృదేవోభవ పితృదేవోభవ వ్యవస్థాపకులు కురుమేటి నవీన్ మాట్లాడుతూ.. అనుకొని విపత్తులు ఎన్నో జరుగుతాయని, సాటి మనిషిగా మానవత్వం అందరికి ఉండాలని, అందుకే ఈ సంస్థ ద్వారా ఇక్కడ ఉన్న 500 మందికి సాయం అందించి, దాతలు, రాజకీయ నాయకులు సాధ్యం వరకు సహాయం చేయమని కోరారు. అలానే సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్రగాయాలు

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ మలమలుపు దగ్గర ద్విచక్ర బైక్‌పై ముగ్గురు ప్రయాణిస్తూ అదుపుతప్పి ఇంటిగేడర్ (మూలమలుపు బోర్డు) తగిలి ముగ్గురు తీవ్రగాయపడ్డారు. వీరిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి 108లో తరలించారు. వీరు బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులుగా, తెలుస్తుంది. రోడ్డు మరమ్మతులు చేయడానికి వచ్చినట్లు స్థానికులు వెల్లడించారు.



## వినాయకునికి ప్రత్యేక పూజలు అన్నదానం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని జామ చెట్ల బావి గ్రామ పరిధిలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహ రెడ్డి కౌన్సిలర్ దబెటి విజయ మోత్కూర్ ఎస్సై నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు కొండాపురం వాసులు పాల్గొని ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, గీతా శాన్విక సంఘం అధ్యక్షులు బీసు సత్తయ్య, యంగ్ స్టార్ యూత్ నాయకులు బిసు రాంబాబు, రెడ్ క్రాస్ యూత్ జిల్లా అధ్యక్షులు బీసు మచ్చ గిరి, బీసు నరేష్, బీసు నాగేష్, బీసు సాయి, మడిపెల్లి కిరణ్, ఘనగాని మహేష్, డాక్టర్ బిసు సాయి, మడిపెల్లి కిరణ్, ఘనగాని మహేష్, డాక్టర్ బిసు నరసింహ, డాక్టర్ ఘనగాని నరసింహ, మాజీ వార్డు సభ్యులు మన్నే మల్లయ్య, బుంగపట్ల యాకయ్య, పుర ప్రముఖులు బిసు లింగయ్య, బీసు సత్తయ్య, బొమ్మగాని బిక్షం, బట్టు రాములు, బట్టు పకీరు, బీసు అయోధ్య, బీసు లక్ష్మీనారాయణ, బీసు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ఘనమైన పూజలు

మోత్కూర్ ప్రభాతవార్త:

వినాయకచవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని మండపాలలో విఘ్నేశ్వరుడు ఘనమైన పూజలు అందుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మోత్కూరులోని పాత పెట్రోల్ బంక్ వద్ద గల విఘ్నేశ్వరుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర అధ్యక్షురాలు గుర్రం కవిత, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డా.జీ.లక్ష్మీనరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు, తమ్మినేని శ్రీనివాసరావు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, వెంకన్న, ముప్ప వెంకట్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆలయంలో దాతలకు ప్రత్యేక సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయాన్ని దర్శించుకున్న నమిల గ్రామానికి చెందిన దాతలు పుసునాల శ్రీనివాస్ గోవిందులను ఆలయ అర్చక స్వాములు ప్రత్యేకంగా ఆశీర్వచనం చేసి చేనేత శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కరాటే పోటీలలో బంగారు వెండి పథకాలు సాధించిన మాటూరి అక్సజ్ గౌడ్


రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం చల్లూరు గ్రామంకు చెందిన మాటూరి శ్రీనివాస్ గౌడ్ కుమారుడు మాటూరి అక్సజ్ గౌడ్ కరాటే పోటీలలో బంగారు, వెండి పథకాలను సాధించి తన సత్తా చాటారు. ఆదివారం తండ్రి మాటూరి శ్రీనివాస్ గౌడ్ వివరాలు చెప్పారు. బెంగళూరులో జరిగిన పోటీలలో కరాటే విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అక్సజ్ గౌడ్ 2 పథకాలను సాధించినట్లు చెప్పారు.

## భక్త మార్కండేయ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని భక్త మార్కండే ఆలయం వద్ద ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక స్వామి వారి వద్ద మొదటగా ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు, పద్మశాలి కులస్తులు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ శోభాయాత్ర

### - గణనాధునికి 51 రకాల ప్రసాదాల నివేదన

### - లడ్డు పాట వేలం రూ.72,000లు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని ఎస్ఆర్కె అపార్ట్‌మెంట్‌లో గత 9 రోజులుగా పూజలు అందుకుంటున్న గణనాధుని శోభాయాత్రను ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. నవరాత్రుల



చివరిరోజు అపార్ట్‌మెంట్ గృహిణులందరు గణనాధునికి 51 రకాల ప్రసాదాలను స్వయంగా తయారు చేసి భక్తి శ్రద్ధలతో వేద మంత్రాలతో నివేదించారు. శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో రాసంశెట్టి రాంబాబు రూ.72 వేలకు లడ్డును, మొదటి కొబ్బరికాయ భువనగిరి అంజయ్య రూ.4100లు, కలశం మొక్కపాటి వెంకటేశ్వరరావు రూ.9300లు, దేవుని వస్త్రాలు చిత్తనూరి~రామకృష్ణ రూ.2 వేలు, హుండి సుంకర క్రాంతికుమార్ రూ.5300లకు దక్కించుకున్నారు. అనంతరం పూలమాలలతో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై గణనాధుడిని ఏర్పాటు చేసి



బ్యాండ్ మేళంతో బాణసంచాలతో, నృత్యాలతో ఊరేగింపు చేసి కృష్ణనదిలో నిమజ ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఉత్స వ కమిటి సభ్యులు అరిబండి కిరణ్‌కుమార్, కందిబండ హరిప్రసాద్, రాసంశెట్టి రాంబాబు,అల్లు నాగభూషణం. శ్రీరామ్ సత్యనారాయణ, రావులపల్లి రోశయ్య, కన్నెగుండ్ల మట్టయ్య, కరువెల్లి రవి, అండికార్ రామోజి, కట్టమూరి మధు, చిత్తలూరి రామకృష్ణ, వేము నరేందర్, జగిని శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు

*సూర్యాపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :*



పురపాలక సంఘము, సూర్యాపేట పట్టణంలో సోమ వారం జరిగే వినాయక నిమ్మజ్జనంనకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సి పల్ ఛైర్‌పర్స న్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కమిషనర్ బోళ్ల శ్రీనివాస్ తెలిపారు. ప్రతిసంవత్స రం మాదిరిగానే ఈ సంవత్స రం కూడా ఏర్పాట్లు చేయుట జరిగింది. అని భక్తులు భక్తి శ్రద్ధలతో నిమజ్జనము సజావుగా జరిగేలా చూడాలి అన్నారు. నిమ్మజ్జనంనకు గాను ఏర్పాట్లలో భాగంగా. సద్దుల చెరువు కట్టపై 3 భారీ క్రేన్‌లు ఏర్పాటు చేశామన్నారు. చెరువు కట్టపై లైట్లు లైటింగ్, జనరేటర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు గణేష్ నిమజ్జనం విగ్రహాలు వచ్చే రోడ్డు నందు గ్రావెల్ ఫార్మేషన్ చేశామన్నారు. ఫిషరీస్ డిపార్ట్ వారు మర పడవలు ఏర్పాటు, గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. –భక్తులకు సమాచారము ఇచ్చుటకు సౌండ్ సిస్టం అందుబాటులో ఉంచారు. నిమజ్జనము సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణపనులు పూర్తి చేశారు.– పూజకు సంబంధించిన చెత్త సేకరణకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు.– భారీ కేడింగ్ ఏర్పాటు

## మహా రుద్రాభిషేకం గొప్ప భక్తి కార్యక్రమం

### - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



లోక కళ్యాణం కోసం హుజూర్‌నగర్‌లో అక్టోబర్ 27న నిర్వహించే మహా రుద్రాభిషేకం ఒక గొప ్ప ఆధ్యాత్మిక కార్యక్రమం అని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పర్యటనలో భాగంగా ముత్యాలమ్మ గుడి ఆవరణలో మహా రుద్రాభిషేకం కరప త్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగసాధువుల ఆధ్వర్యంలో సహజమైన మట్టితో తయారు చేసిన శివలి ంగానికిరుద్రాభిషేకం, మహా భస్మాభిషేకం, లక్ష రుద్రాక్షల అభిషేకాలు నిర్వహించే కార్యక్రమం చేపడుతున్న నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో పాల్గొనడంతోపాటు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్స న్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కార్యక్రమం నిర్వాహకులు గజ్జి ప్రభాకర్, ఒరుగంటి నాగేశ్వరరావు, కీతా మల్లికార్జున్, గుండా శ్రీను, కన్నెగుండ్ల అశోక్, కీతా సుధాకర్, ఎడ్ల విజయ్, కరపత్రాల దాతలు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, గుండా ఫణికుమారి, అట్లూరి హరిబాబు, ముశం సత్యనారాయణ, చింతకాయల రాము, మేళ్లచెరువు ముక్కంటి, నర్సి ంగ్ వెంకటేశ్వర్లు, తండు ప్రసాద్, రాజానాయక్, తేజావత్ సైదులునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని ఆక్రమించారు మా భూమిని మాకు ఇప్పించండి

### మా పైనే క్రిమినల్ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారు
### మమ్మల్ని చంపుతామంటూ బెదిరిస్తున్నారు
### అధికారులు స్పందించి న్యాయం చేయాలి

*తిరుమలగిరి 15 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో చిత్తలూరి జలాల్, అతని కుమారుడు నాగరాజులకు ఉన్న భూమిని అదే గ్రామానికి చెందిన గుణగంటి సుధీర్‌రావు, అనిల్ రావులు అన్యాయంగా మా భూమిని ఆక్రమించుకోని మమ్మల్ని చంపుతామంటూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని మీడియా ముందు వాపోయారు. 305, 306, 113 సర్వే నెంబర్లలో ఉన్న మా భూమిని మూడు తరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. అదే గ్రామానికి చెందిన గుణగంటి సుధీర్ రావు, అనిల్‌రావులు మా పక్కనే ఉన్న భూమిని అమ్ముకోని హైదరాబాద్‌లో ఉంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ రావడంతో వారికి లేని భూమిని ఉన్నట్లు రికార్డులు సృష్టించి గ్రామానికి వచ్చి మాకు భూమి ఉంది అంటూ మేము సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించుకున్నాడు. ఇది అన్యాయం అంటూ స్థానిక రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని వాపోయారు. అంతేకాకుండా



మమ్ములను చంపుతామంటూ బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారని అన్నారు. అంతటితో ఆగకుండా మా పైనే క్రిమినల్ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. మా దగ్గర అన్ని రకాల ఆధారాలు ఉన్న మాకు న్యాయం జరగడం లేదని వాపోయారు. సుధీర్‌రావు, అనిల్‌రావులకు ఆర్థిక బలం ఉండడంతో మమ్మల్ని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి వచ్చి దర్యాప్తు చేసి మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని వారు మీడియా ముందు వేడుకున్నారు.

# వానర బాధలు ఇంతింత కాదయా...

### ...మండల ప్రజలను హడలెత్తిస్తున్న వానరాలు...గుంపులుగా దాడులు చేస్తున్న వైనం

*మోతె,15 సెప్టెంబర్,ప్రభాతవార్త :*

రోజురోజుకూ గ్రామాలలో కోతుల బెడద ఎక్కువై ప్రజలు బెంబేలెత్తుతున్నారు.వాటిని వెళ్లగొట్టడానికి ప్రయత్నించగా, పలుమార్లు గాయాలు అయిన సంఘటనలు కోకొల్లలు.వీటిని తరిమివేయడానికి రకరకాల ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితాలు శూన్యం.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వానరాలు చేస్తున్న దాడులు,నస్టాలు రోజు రోజుకూ ఎక్కువ అవుతున్నాయి. ఇళ్లలోకి జొరబడి వంట సామాగ్రి ఎత్తుకెళ్లి చిందరవందర చేస్తున్నాయి.వీటితోపాటుగా టివి కెబుల్ వైర్లను ఇంటిపై కప్పులను ధ్వంసం ధ్వంసం చేయడంతోపాటుగా ఇంటి పై కప్పిన టార్పాలిన్‌లను చించేస్తున్నాయి.కిరాణ దుకానాల్లో ,హోటళ్లలో అయితే తినుబండారాలు , ఇతర సామాగ్రిని ఎత్తుకెళుతూ దుకాణాల యజమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.ఏ వైపు నుండి అవి వచ్చి దాడి చేస్తాయో తెలియక ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. వాటిని బెదిరించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే గుంపులు గుంపులుగా వచ్చి దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి.వానరాల బారినుండి తప్పించుకోవడానికి ప్రజలు ఇళ్లకు జాలిడోర్లు,కిరాణ దుకాణాలకు ,హోటళ్లకు ఇనుప చువ్వలతో జాలి ఏర్పాటు చేసుకుంటున్నారు.మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వానరాల దాడిలో గత రెండు మూడు నెలల్లో 30మందికి పైగా గాయపడి మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకున్నారు. ప్రతి గ్రామంలో వానరాల సంఖ్య రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతుందని ,వానరాల సమస్యలను పరిష్కరించాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

గుంపులు గుంపులుగా దాడి చేస్తున్న వైనం:

ఇటీవల మండల పరిధిలోని కరక్కాయ గూడెం గ్రామానికి చెందిన మహిళ తన ఇంటిముందు ఉదయం పూట వాకిలీ శుభ్రం చేస్తుండగా, వానర గుంపు ఒక్కసారిగా ఆమెపై దాడికి దిగాయి.దీంతో ఆమె చేతికి తీవ్రగాయమైంది.అన్నారిగూడెం గ్రామంలో మహిళరోడ్డుపై వెళుతుండగా మూడు నాలుగు వానరాలు దాడి చేసి గాయపరిచాయి.

నడిచివెళ్లేవారితోపాటుగా వాహనాలపై వెళ్లేవారిపై దాడి చేస్తున్నాయి.ఇలా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వానరాలు గుంపులు గుంపులుగా వచ్చి దాడులు చేస్తూ ప్రజలను గాయపరుస్తున్నాయి.చేతిలో కర్రలేనిదే బయటికి వెళ్లలేని పరిస్థితి.ఇప్పటికైనా అధికారులు స్పందించి వానరాల కట్టడికి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వానరాలు కరిచిన వెంటనే చికిత్స చేయించుకోవాలి

...మండల వైద్యాధికారి నాగరాజు



రేబిస్ వ్యాధి ఒకసారి సోకితే చికిత్స లేదు.అందుకే వానరాల దాడిలో గాయపడినవారు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి వెంటనే ఏఆర్‌వి ఇంజక్షన్ తప్పకుండా తీసుకోవాలి.గాయం తీవ్రతనుబట్టి సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరుగుతుంది.